

# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం

రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
మన దునియా
9490056011,9603969335

సంపుటి : 4 | సంచిక : 8 | సెప్టెంబర్ 14 సోమవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-




బ్రిడ్జి ఎత్తు పెంచారు.. రహదారి వెడల్పు మరిచారు!

అసంపూర్తి పనులతో వాహనదారులకు అవస్థలు..

ప్రమాదాలకు నిలయంగా చెరువు కట్ట

వినాయక విగ్రహాల ఊరేగింపులకూ ఇదే ప్రధాన మార్గం..

అధికారులు స్పందించేదెప్పుడు?

**మన దునియా,వరంగల్, దేశాయిపేట:సెప్టెంబర్ 13**

రోడ్డు నిర్మాణం అంటే వాహనాలు సాఫీగా వెళ్లేలా చేయడమే.. కానీ దేశాయిపేటలోని సీకేఎం కాలేజీ సమీపంలోని చిన్నవడ్డేపల్లి చెరువు బ్రిడ్జి వద్ద పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణం, రోడ్డు పనులు సమన్వయంతో చేపట్టకపోవడంతో రహదారి మార్గం ఇబ్బందికరంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు.

బ్రిడ్జి ఎత్తు.. రోడ్డు ఇరుకు!

స్థానికుల కథనం ప్రకారం.. రోడ్డు వెడల్పు పెంచాల్సిన ప్రాంతంలో అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోకుండా బ్రిడ్జిని ఎత్తుగా నిర్మించడంతో భారీ వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇదే మార్గం నుంచి వినాయక విగ్రహాల ఊరేగింపులు కూడా సాగుతుండటంతో సమస్య మరింత తీవ్రంగా మారుతోందని చెబుతున్నారు.

అసంపూర్తి పనులతో ఆగమాగం..

బ్రిడ్జి, రోడ్డు పనులు పూర్తికాకపోవడంతో వాహనాలు చెరువు కట్ట వైపు నుంచి వెళ్లాల్సి వస్తోందని స్థానికులు అంటున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే పలుమార్లు ప్రమాదాలు జరిగినట్లు చెబుతున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాంట్రాక్టర్ తీరు.. అధికారుల పర్యవేక్షణ ఏది?

పనులు నాణ్యతతో, ముందుచూపుతో చేపట్టాల్సిన చోట తొందరపాటు పనులు జరిగాయా? రోడ్డు వెడల్పు, బ్రిడ్జి ఎత్తు, భారీ వాహనాల రాకపోకలను పరిగణనలోకి తీసుకున్నారా? అన్న ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. నిర్మాణ పనులపై అధికారుల పర్యవేక్షణ ఎంతమేరకు ఉందన్నది కూడా చర్చనీయాంశంగా మారింది.

కలెక్టర్ మేడం గారూ.. ఇకనైనా దృష్టి సారించండి..

ప్రజలకు నిత్యం

(మిగతా 2వ పేజీలో..)

## ప్రపంచ ఉద్రిక్తతల నేపథ్యంలో బ్రిక్స్ దేశాలు మరింత సంసిద్ధంగా ఉండాలి: ప్రధాని మోడీ

**మన దునియా,న్యూఢిల్లీ:సెప్టెంబర్ 13**

న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో బ్రిక్స్ దేశాలు మరింత దృఢంగా, సంసిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందని ప్రధాని మోడీ ఆదివారం స్పష్టం చేశారు. ప్రస్తుతం పరస్పరం అనుసంధానమైన ప్రపంచంలో ఏ సంక్షోభమూ ఒకే ప్రాంతానికి పరిమితం కాదని అన్నారు. న్యూఢిల్లీలో జరుగుతున్న 18వ బ్రిక్స్ సదస్సు రెండో రోజు 'స్థితిస్థాపకత, ఆవిష్కరణలు, సహకారం, సుస్థిరత: సమ్మిళిత ప్రపంచ వృద్ధి కోసం భవిష్యత్తును తీర్చిదిద్దడం' అనే అంశంపై జరిగిన బహిరంగ సమావేశంలో ప్రధాని మోడీ ప్రసంగించారు. ప్రపంచంలో ఉద్రిక్తతలు నిరంతరం పెరుగుతున్నాయని, ఇది సామాన్య ప్రజల జీవితాలపై గణనీయమైన, విస్తృతమైన ప్రభావాన్ని చూపుతోందని ఆయన అన్నారు. మహమ్మారులు, వాతావరణ విపత్తులు, సరఫరా గొలుసుల అంతరాయాలు ఈ విషయాన్ని స్పష్టం చేశాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బ్రిక్స్ దేశాల్లో క్లిష్ట పరిస్థితులను తట్టుకుని తిరిగి బలంగా నిలబడే సామర్థ్యాన్ని పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు

(మిగతా 2వ పేజీలో..)




## గణేష్ ఉత్సవాల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు: సీఎం రేవంత్ రెడ్డి!

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 13**

హైదరాబాద్ శాసనసభ ఆవరణ లోలోని మండలి సమావేశ మందిరం లో శనివారం సాయం త్రం హైదరాబాద్ మహానగరంలో గణేష్ ఉత్సవ కమిటీ పై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... మహానగరం లో గణేష్ ఉత్సవాలు ముగిసే వరకు మున్సిపల్,పోలీస్ శాఖలు సమన్వయం తో



(మిగతా 2వ పేజీలో..)

## ఢిల్లీ కీ కొండా సురేఖ?

**మన దునియా,హన్మకొండజిల్లా:సెప్టెంబర్13**

మాజీ మంత్రి కొండ సురేఖ మాజీ ఎమ్మెల్సీ కొండ మురళి, ఢిల్లీ పర్యట నకు సిద్ధమవుతు న్నట్లు సమాచారం. శనివారం సాయంత్ర మే వారు హన్మకొండ



(మిగతా 2వ పేజీలో..)

## తెలంగాణ ధనిక రాష్ట్రం.. అది రోశయ్య చలవే: సీఎం రేవంత్ రెడ్డి

- తెలంగాణ మిగులు బడ్జెట్‌కు రోశయ్య ముందుచూపే కారణమన్న రేవంత్ రెడ్డి
- రోశయ్యకు కాంగ్రెస్ పార్టీ సముచిత గౌరవం ఇచ్చిందని వెల్లడి
- తన ఎదుగుదలకు రోశయ్య సలహా ఇచ్చారని గుర్తుచేసుకున్న సీఎం
- హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహ ఏర్పాటును సమర్థించిన రేవంత్
- ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ప్రభుత్వ సాయం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు రూ. 16,000 కోట్ల మిగులు బడ్జెట్‌తో ఆవిర్భవించిందంటే, ఆ ఘనత పూర్తిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ

(మిగతా 2వ పేజీలో..)




## పాఠకులకు గమనిక



వినాయక చవితి పర్వదినం సందర్భంగా రేపు పత్రికకు సెలవు. తదుపరి సంచిక ఎల్లుండి యథావిధిగా వెలువడుతుంది.

**యాజమాన్యం**

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## ఢిల్లీ కీ కొండా సురేఖ?

(మొదటి పేజీ తరువాయి)

లోని రామ్ నగర్ నివాసానికి చేరుకు న్నారు. ఆదివారం ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహిం చనున్నారు. దీంతో వరంగల్ జిల్లా కాంగ్రెస్ రాజకీయం లో సంచలన పరిణా మాలు వేగంగా మారుతున్నాయి. ఇటీవలే కేబినెట్ నుంచి బర్తరఫ్ అయిన తర్వాత మాజీ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళీ మొదటిసారిగా తమ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు, అను చరులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నారు. రాజకీయ భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి సారించిన కొండా దంపతుల ఈ భేటీ జిల్లా వ్యాప్తంగా తీవ్ర ఆసక్తి రేకెత్తిస్తోంది. వర్షం కారణంగా హోటల్‌కు మారిన సమావేశ వేదికతొలుత హనుమ కొండ రాంనగర్‌లోని కొండా సురేఖ నివాసంలోనే ఈ భేటీ జరగాల్సి ఉంది. అయితే, వరంగల్ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షం కారణంగా కార్యకర్తల సౌకర్యా ర్థం సమావేశ వేదిక ను స్థానిక ఒక ప్రముఖ హోటల్‌కు అత్యవసరంగా మా ర్చినట్లు తెలిసింది. బర్తరఫ్ తర్వాత తొలిసారిగా నిర్వహి స్తున్న ఈ మీటింగ్‌కు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో కొండా అనుచరులు, ముఖ్య నేతలు తరలి వస్తు న్నారని సమాచారం. స్థానిక హోటల్‌లో కార్యకర్త లతో పూర్తి స్థాయిలో చర్చించి, వారి అభిప్రాయాలు తీసుకున్న అనంత రం కొండా సురేఖ నేరుగా ఢిల్లీకి వెళ్లే అవకాశం ఉన్నట్లు సమాచారం.అధిష్ఠానంతో జరిగే చర్చల తర్వాతే కొండా ఫ్యా మిలీ తమ తదుపరి అడుగుపై స్పష్టత నిచ్చే అవకాశం ఉంది.

## గణేష్ ఉత్సవాల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు: సీఎం రేవంత్ రెడ్డి!

(మొదటి పేజీ తరువాయి)

నిరంతరం పర్యవే క్షణ చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. గణేష్ ఉత్సవాలు పర్యవేక్ష ణ సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలని చెప్పారు.దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోని గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నా మని ప్రకటించారు. మండప నిర్వాహ కులు సంబంధిత అధికారుల వద్ద దరఖాస్తు చేసుకుని ఉచిత విద్యుత్ పొందాలని చెప్పారు. ఎక్కడెక్కడ మండపా లు ఏర్పాటు చేస్తు న్నారో ముందుగానే సమాచారం అందిస్తే పోలీసులకు ట్రాఫిక్, బందోబస్తు నిర్వహణ కు సులభంగా ఉంటుందన్నారు. నగరంలో అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద గణేశ్ నిమజ్జ నాలకు అనుగుణం గా అధికారులు జాగ్ర త్తలు తీసుకోవాలి. చెరువుల వద్ద చుట్టూ క్రేన్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలి. ఉత్సవాలు ముగిసే వరకు మున్సిపల్, పోలీసు శాఖలు నిరంతర పర్యవేక్షణ చేయాలి. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవా లి. పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు.

## రోడ్డు మార్గం సుగమం చేయండి సారూ..!

(మొదటి పేజీ తరువాయి)

ఉపయోగపడే ప్రధాన మార్గం అసౌకర్యాలకు కేంద్రంగా మారుతున్నా పట్టించుకునే నాథుడు లేకపోవడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి బ్రిడ్జి--రోడ్డు పనులను పరిశీలించి, అవసరమైన సాంకేతిక చర్యలు చేపట్టి రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్డు మార్గాన్ని త్వరితగతిన సుగమం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## విజయ్ పక్కన త్రిష.. బ్రిటన్ లో రేస్ ట్రాక్ వద్ద సందడి!

తమిళనాడు సీఎం విజయ్, ప్రముఖ నటి త్రిష మరోసారి జంటగా కనిపించి అభిమానుల్లో ఆసక్తి రేపారు. ఇంగ్లండ్‌లోని సిల్వర్‌స్టోన్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మక లే మాన్స్ రేసింగ్ ఈవెంట్‌లో వీరిద్దరూ కలిసి సందడి చేశారు. ఒకేచోట కూర్చుని రేసును వీక్షించడంతో, వీరి మధ్య ఉన్న రిలేషన్‌షిప్ గురించిన ఊహాగానాలకు మళ్లీ బలం చేకూరినట్లయింది.వివరాల్లోకి వెళితే, నటుడు అజిత్ కుమార్ తన రేసింగ్ టీమ్‌తో కలిసి సెప్టెంబర్ 12న ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ రేసును జెండా ఊపి ప్రారంభించేందుకు ముఖ్య అతిథిగా విజయ్ హాజరయ్యారు. అయితే, ఇదే కార్యక్రమానికి నటి త్రిష కూడా రావడం అందరినీ ఆశ్చర్యపరిచింది. విజయ్, అజిత్ ఉన్న టెంట్‌లోకి త్రిష వెళ్లడం, ఆ తర్వాత విజయ్, టీవీకే నేత ఆధవ్ అర్జునతో కలిసి గ్యాలరీలో కూర్చుని రేసును వీక్షించడం వంటి వీడియోలను అభిమానులు సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ సందర్భంగా త్రిష మెరూన్ రంగు లెదర్ జాకెట్, బ్లూ జీన్స్‌లో ఎంతో స్టైలిష్‌గా కనిపించారు. విజయ్ బ్రౌన్ జాకెట్, బ్లాక్ టీ-షర్ట్‌లో సింపుల్‌గా ఉన్నారు. 'గిల్లి', 'లియో' సహా పలు చిత్రాల్లో కలిసి నటించిన విజయ్, త్రిష మధ్య వ్యక్తిగత సంబంధంపై గతంలోనూ సోషల్ మీడియాలో ఊహాగానాలు వెలువడ్డాయి. తాజాగా సిల్వర్‌స్టోన్‌లో ఇద్దరూ ఒకే కార్యక్రమంలో కనిపించడం, కలిసి రేసును వీక్షించిన దృశ్యాలు వైరల్ కావడంతో ఆ చర్చ మరోసారి తెరపైకి వచ్చింది. అయితే, తమ మధ్య ఉన్న సంబంధంపై విజయ్ గానీ, త్రిష గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

## ప్రపంచ ఉద్రిక్తతల నేపథ్యంలో బ్రిక్స్ దేశాలు మరింత సంసిద్ధంగా ఉండాలి: ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. సవాళ్లను సకాలంలో గుర్తించడం, వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండటం, తక్షణ చర్యలు చేపట్టడం కూడా ముఖ్యమని అన్నారు. అంటువ్యాధుల నివారణ, వాటిపై స్పందించేందుకు ఉద్దేశించిన 'బ్రిక్స్ సమగ్ర ముందస్తు హెచ్చరిక వ్యవస్థ'పై ఏకాభిప్రాయం కుదిరిందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. విపత్తు నిర్వహణ కోసం 'ముందస్తు హెచ్చరిక డేటా అనుసంధాన మార్గదర్శకాలు' రూపొందించినట్లు తెలిపారు. సదస్సులో భాగంగా భారత్ మండపంలో ప్రధాని మోడీ, బ్రిక్స్ దేశాల నేతలు గ్రూప్ ఫోటో దిగారు. ప్రధాని మోడీకి ఇరువైపులా రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ నిల్చున్నారు.

**గ్లోబల్ సౌత్ దేశాలు సమిష్టిగా ఎదగాలి: జిన్‌పింగ్**

ప్రపంచం ఎన్నడూ చూడని లోతైన మార్పులకు లోనవుతోందని, ఈ నేపథ్యంలో గ్లోబల్ సౌత్ దేశాలు సమిష్టిగా ఎదుగుతూ బహుధ్రువత్వానికి కీలక చోదక శక్తిగా మారుతున్నాయని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ప్రసంగించిన ఆయన.. అంతర్జాతీయ పరిస్థితులు సంక్లిష్టంగా, అస్థిరంగా మారుతున్న నేపథ్యంలో బ్రిక్స్ దేశాలు గ్లోబల్ సౌత్ దేశాలతో కలిసి అంతర్జాతీయ వ్యవహారాల్లో సానుకూల, స్థిరీకరణ పాత్ర పోషించాలని సూచించారు. సార్వభౌమ సమానత్వం, అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకపోవడం, వివాదాల శాంతియుత పరిష్కారం వంటి అంతర్జాతీయ నిబంధనలను పరిరక్షించాలని పేర్కొన్నారు. బ్రిక్స్ దేశాలు ఆచరణాత్మక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని, పారిశ్రామిక, సరఫరా గొలుసుల స్థిరత్వాన్ని కొనసాగిస్తూ ఆవిష్కరణలు, సాంప్రదాయ--వర్ధమాన పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. బ్రిక్స్ సహకారాన్ని మరింత విస్తరించేందుకు ఐదు కార్యక్రమాలను కూడా ప్రతిపాదించారు.

## తెలంగాణ ధనిక రాష్ట్రం.. అది రోశయ్య చలవే: సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకే దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రోశయ్య ముందుచూపు వల్లే 2014 జూన్ 2న తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఏర్పడిందని స్పష్టం చేశారు.ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన రోశయ్యకు కాంగ్రెస్ పార్టీ సముచిత గౌరవం ఇచ్చిందని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చెన్నారెడ్డి, విజయభాస్కర రెడ్డి, వై.ఎస్. రాజశేఖర రెడ్డి వంటి ముఖ్యమంత్రులు రాష్ట్ర ఖజానా బాధ్యతలను ఆర్యవైశ్యులకే అప్పగించారని తెలిపారు. రోశయ్య అత్యధిక కాలం ఆర్థిక మంత్రిగా పనిచేసి, 16 సార్లు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనతను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా రోశయ్యతో తనకున్న అనుబంధాన్ని రేవంత్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. తాను శాసనమండలిలో దూకుడుగా మాట్లాడినప్పుడు, రోశయ్య తనను పక్కకు పిలిచి కోపాన్ని తగ్గించుకుని అనుభవంతో ముందుకు వెళ్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటావని సలహా ఇచ్చారని వెల్లడించారు. రోశయ్య ఎప్పుడూ కఠినంగా విమర్శించలేదని, తన చతురత, వాగ్ధాటితోనే పదునైన వ్యాఖ్యలు చేసేవారని అన్నారు. హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహం ఏర్పాటును కొందరు విమర్శించారని, కానీ నాలుగు దశాబ్దాల క్రితమే హైదరాబాద్‌కు వచ్చి, కష్టసుఖాల్లో ఇక్కడే ఉంటానని చెప్పిన ఆయన మాటకు గౌరవమిచ్చి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి వివరించారు.ఆర్యవైశ్యులు సౌమ్యులని, ఆత్మగౌరవం, ముందుచూపు, విజ్ఞత వారి డీఎన్‌ఏలోనే ఉన్నాయని సీఎం ప్రశంసించారు. ఎంతోమంది పేదరికంలో ఉన్నా, ఆత్మగౌరవానికి విలువిచ్చి తమను పేదవారిగా చెప్పుకోవడానికి ఇష్టపడరని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు వంటి మహనీయులు ఆర్యవైశ్య వర్గానికి చెందినవారేనని గుర్తుచేశారు. ఆర్యవైశ్యులకు దక్కాల్సినంత గుర్తింపు రాలేదని పేర్కొన్న సీఎం, ఈ ఆత్మగౌరవ భవనం పేద ఆర్యవైశ్యుల అవసరాలు తీర్చాలని ఆకాంక్షించారు. భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## మోదీ మారథాన్ దౌత్యం.. రెండున్నర రోజుల్లో 15 భేటీలు!

### ఢిల్లీలో విజయవంతంగా ముగిసిన 18వ బ్రిక్స్ సదస్సు

### సదస్సుతో పాటు 15 భేటీల్లో పాల్గొన్న ప్రధాని మోదీ

### రష్యా, చైనా అధ్యక్షులతో పాటు పలువురు ప్రపంచ నేతలతో చర్చలు

### మూడు రోజుల పాటు విరామం లేకుండా కొనసాగిన సమావేశాలు

### భారత్ దౌత్యపరమైన క్రియాశీలతకు నిదర్శనంగా నిలిచిన సదస్సు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దౌత్యపరంగా తనదైన శైలిని, అలుపెరగని శక్తిని మరోసారి ప్రదర్శించారు. ఢిల్లీలోని భారత్ మండపం వేదికగా విజయవంతంగా ముగిసిన 18వ బ్రిక్స్ సదస్సు, ఆయన నిబద్ధతకు అద్దం పట్టింది. శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు కేవలం రెండున్నర రోజుల వ్యవధిలో, ప్రధాని మోదీ ఏకంగా 15 ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించి తన దౌత్య వేగాన్ని చాటుకున్నారు.ఈ అధికారిక సమావేశాలే కాకుండా, బ్రిక్స్ సదస్సు సెషన్లు, ఔట్‌రీచ్ సమావేశాల మధ్యలో పలువురు ప్రపంచ నేతలు, అంతర్జాతీయ సంస్థల అధిపతులతో కూడా ఆయన అనేక పుల్-అసైడ్ (అనధికారిక) సమావేశాల్లో పాల్గొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో చర్చలతో ప్రధాని మోదీ ఈ దౌత్య మారథాన్‌ను ప్రారంభించారు. అదే రోజు సాయంత్రం ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్‌లతో వేర్వేరుగా భేటీ అయ్యారు.శనివారం ఉదయం హైదరాబాద్ హౌస్‌లో ఇథియోపియా ప్రధాని అబియ్ అహ్మద్ అలీతో చర్చలతో రోజును ప్రారంభించిన మోదీ, ఆ తర్వాత మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, అబుదాబి క్రౌన్ ప్రిన్స్ షేక్ ఖలీద్ బిన్ మహమ్మద్, వియత్నాం ప్రధాని లే మిన్ హంగ్‌లతో వరుసగా సమావేశమయ్యారు. అనంతరం బ్రిక్స్ సదస్సులో పాల్గొని, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో కీలక ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. సదస్సులో భాగంగా 'భారత్ ఇన్నోవేట్స్' ఎగ్జిబిషన్‌ను తిలకించడం, నేతలతో కలిసి మొక్కలు నాటడం వంటి కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. ఆదివారం కూడా ప్రధాని సమావేశాల పరంపర ఆగలేదు. బ్రిక్స్ భాగస్వామ్య, ఔట్‌రీచ్ దేశాల నేతలతో భేటీ అనంతరం, కజకిస్థాన్ ప్రధాని, ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు, ఈజిప్ట్ అధ్యక్షుడు, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు, బురుండి అధ్యక్షుడు, నైజీరియా ఉపాధ్యక్షుడు, ఉగాండా ఉపాధ్యక్షురాలితో ఒకరి తర్వాత ఒకరితో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. మొత్తం మీద, బ్రిక్స్ సదస్సు వేదికగా ప్రధాని మోదీ చూపిన చొరవ, ఆయన జరిపిన వరుస సమావేశాలు ప్రపంచ దేశాలతో సంబంధాలను బలోపేతం చేయాలన్న భారత్ సంకల్పాన్ని మరోసారి స్పష్టం చేశాయి.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# గెలుపు ఓటమిలకంటే పోటీలో భాగస్వామ్యం కావాలి





**మన దునియా, సెప్టెంబర్ 13,మంచిర్యాల జిల్లా**

సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో 62 వ వార్షిక క్రీడలు సాంస్కృతిక పోటీలు అత్యంత ఉత్సాహపూరితమైన వాతావరణంలో ప్రారంభమయ్యాయి. సి.ఈ.ఆర్ క్లబ్ సింగరేణి మైదానంలో ఏర్పాటు చేసిన ఈ పోటీలను సీనియర్ పి.ఓ. కార్తీక్, ముల్కలపల్లి వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ నాయకులు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చెస్, క్యారమ్ బోర్డ్, బాడీ బిల్డింగ్, లిఫ్టింగ్ వంటి ప్రధాన ఆటల పోటీలను ప్రారంభించిన అనంతరం సీనియర్ పి.ఓ. కార్తీక్ మాట్లాడుతూ. సింగరేణి సంస్థ ఎల్లప్పుడూ తన ఉద్యోగుల శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసానికి ప్రాధాన్యతనిస్తుంది. నిరంతరం కష్టపడే ఉద్యోగులలో ఒత్తిడిని తగ్గించి, కొత్త ఉత్సాహాన్ని నింపడానికే ఇలాంటి వార్షిక క్రీడా పోటీలను ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నాం.గెలుపోటముల కంటే పోటీలలో భాగస్వామ్యం కావడం చాలా ముఖ్యం. క్రీడలు ఉద్యోగుల మధ్య సోదరభావాన్ని, పరస్పర సహకారాన్ని క్రమశిక్షణను పెంపొందిస్తాయి.ఒకవైపు చెస్, క్యారమ్ వంటి ఆటలు మానసిక చురుకుదనాన్ని, ఏకాగ్రతను పెంచితే... మరోవైపు బాడీ బిల్డింగ్, లిఫ్టింగ్ వంటి పోటీలు ఉద్యోగులలో శారీరక దృఢత్వాన్ని, శక్తి



సామర్థ్యాలను చాటిచెబుతాయి.పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ, క్రీడా స్ఫూర్తితో ఆడి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సి.ఈ.ఆర్, క్లబ్ సెక్రెటరీ పెద్దపల్లి బాణాయ్య ,స్పోర్ట్ కో ఆర్డినేటర్ శివ కృష్ణ, జనరల్ కెప్టెన్ శ్రీను , క్రీడాకారులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల వేళ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ సమన్వయ సమావేశం

**మన దునియా, సెప్టెంబర్ 13,మంచిర్యాల జిల్లా**

రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ, బెల్లంపల్లి ఏసీపీల సూచనలతో తాండూరు మండల పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సమన్వయ సమావేశం నిర్వహించారు. తాండూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ (సి.ఐ), తాండూరు మాదారం సబ్ ఇన్ స్పెక్టర్లు (ఎస్.ఐ) ల సమక్షంలో సమావేశం జరిగింది.రాబోయే వినాయక చతుర్థి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, చట్ట నిబంధనలకు లోబడి నిర్వహించాలని అధికారులు మండపాల నిర్వాహకులకు పలు ముఖ్యాంశాలను సూచించారు.పోలీస్ శాఖ ముఖ్య సూచనలు: అనుమతులు: మండపాల ఏర్పాటుకు సంబంధించిన శాఖల నుంచి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. సిసి కెమెరాల ఏర్పాటు: భద్రతా కారణాల దృష్ట్యా ప్రతి గణేష్ మండపం వద్ద పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.వాలంటీర్ల నియామకం: మండపాల వద్ద 24 గంటలూ పర్యవేక్షించేందుకు వీలుగా నిర్వాహకుల తరఫున బాధ్యతాయుతమైన వాలంటీర్లను నియమించుకోవాలి. సౌండ్ సిస్టమ్స్: డిజే (డీజే) సౌండ్ సిస్టమ్‌ల వినియోగంపై పూర్తి నిషేధం ఉంటుంది. ప్రభుత్వం కోర్టు నిబంధనల ప్రకారం పరిమిత శబ్దంతో మాత్రమే మైక్ సెట్లు



వాడుకోవాలి.విద్యుత్ భద్రత: మండపాల వద్ద విద్యుత్ వైరింగ్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, తాత్కాలిక కనెక్షన్ల కొరకు విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించాలి.శాంతిభద్రతలు: ఉత్సవాల సమయంలో ఎలాంటి అసౌకర్యం లేదా ఘర్షణలకు తావులేకుండా, సోషల్ మీడియాలో ఎలాంటి పుకార్లు వ్యాప్తి చేయకుండా పోలీసు శాఖకు సహకరించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా అనుమానాస్పద వ్యక్తులు/వస్తువులు కనిపిస్తే తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా 100 కు సమాచారం అందించాలని అధికారులు కోరారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రజలకు స్వేచ్ఛ ప్రసాదించింది

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్**

**మన దునియా, సెప్టెంబర్ 13,మంచిర్యాల జిల్లా**

సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు నిర్వహిస్తున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు తాండూర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో ప్రచార జాతను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం సాగించిన సాయుధ పోరాటం ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిందన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం రైతులు, కూలీలు, పేద ప్రజలు చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేసేలా పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని కలవేన శంకర్ డిమాండ్ చేశారు. పోరాట యోధుల త్యాగాలను నేటి తరం గుర్తించడంతో పాటు, వారి స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దాగం మల్లేష్, సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి,కొండ్రు బానేష్ జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.





# పేట పట్టణంలో రౌడి షీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్

**మన దునియా,చిలకలూరిపేట**



పల్నాడు అడిషనల్ ఎస్పీ శ్రీ రోహిత్ కుమార్ చౌదరి (ఐపీఎస్) ఆదేశాల మేరకు జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా చిలకలూరిపేట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు పోలీసులు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేరచరిత్ర ఉన్నవారు, చెడు నడత కలిగిన వ్యక్తులు తమ నేర ప్రవృత్తికి స్వస్తి పలికి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తనతో సమాజంలో జీవించాలని అధికారులు సూచించారు. పోలీసుల సూచనలు పెడచెవిన పెట్టి తిరిగి చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే మాత్రం చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు వారిని తీవ్రంగా హెచ్చరించారు.

# ఊర్లోకి రావాలంటే...ముక్కు మూసుకోవాల్సిందే.. పట్టించుకోని అధికారులు.



**మన దునియా,పల్నాడుజిల్లా చిలకలూరిపేట సెప్టెంబర్ 13**

స్వచ్ఛభారత్, స్వచ్ఛ చిలకలూరిపేట పట్టణాన్ని సాధ్యం చేయడం వీలు కావడం లేదు. జాతీయ రహదారులు, రహదారుల నుంచి చిలకలూరిపేట లోపలికి రావాలంటే తప్పని సరిగ్గా ముక్కు మూసుకోవాలసిందే. లేదా కొద్ది సేపు ఊపిరి ఆపుకోవాలసిందే. ప్రస్తుతం చిలకలూరిపేట స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ పరిస్థితి. చీరాల లాంటి దూర ప్రాంతాలనుంచి పసుమర్తి మీదుగా చిలకలూరిపేట లోపలికి ఓగేరు వాగు దాటి వస్తుంటే వాగు పక్కనే చెత్త, చనిపోయిన జంతువుల కళేబరాలను అక్కడే పడవేయటం, చెత్తను కాల్చడంతో విపరీతమైన దుర్వాసన వస్తుంది. అదే మాదిరి ఒంగోలుకు వెళ్లే రహదారి వెంబడి ఉగేరు బ్రిడ్జి దాటిన తర్వాత చెత్తను పడవేయడంతో అక్కడ నుంచి కూడా విపరీతమైన దుర్వాసన వస్తోంది. పక్కనే ప్రసిద్ధిగాంచిన దేవాలయాలున్నాయి. అయినా అధికారులు పట్టించుకోవటం లేదని ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. చిలకలూరిపేట నుంచి రహదారిలో గణపవరం ప్రారంభంలో ఉన్న బ్రిట్టి వద్ద కలదా చెత్తను వేయటంతో దుర్వాసన వస్తుంది. దీంతో పట్టణ నలుమూలల ఎక్కడి నుంచి పట్టణంలోకి ప్రవేశించాలంటే తప్పని సరిగా ముక్కు మూ

# చిలకలూరిపేట ఆర్టీసీ బస్టాండ్‌లో వర్షం పడితే ప్రయాణికులకు అవస్థలు

**మన దునియా,పల్నాడు జిల్లా చిలకలూరిపేటసెప్టెంబర్ 13**






చిలకలూరిపేట ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో కొద్దిపాటి వర్షానికే పరిస్థితి దారుణంగా మారుతోంది. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వర్షం కురిసిన ప్రతిసారీ బస్టాండ్ ఆవరణలో పెద్ద ఎత్తున నీరు నిలిచి చెరువును తలపిస్తోంది. దీంతో ప్రయాణికులు బస్సులు ఎక్కేందుకు, దిగేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు, వృద్ధులు, మహిళలు, చిన్నారులు నీటిలోంచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మరోవైపు బస్టాండ్ పరిసరాల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక ఇలాంటి పరిస్థితి నెలకొంటోందని ప్రయాణికులు వాపోతున్నారు. నీరు నిలిచిపోవడంతో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉండటంతో పరిశుభ్రత, ప్రజారోగ్యంపై కూడా ఆందోళన వ్యక్తమవుతోంది. కొద్దిపాటి వర్షానికే ఈ పరిస్థితి ఉంటే, భారీ వర్షాలు కురిసిన సమయంలో ప్రయాణికుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బస్టాండ్ ఆవరణలో డ్రైనేజీ సమస్

# సీపీ కనెక్ట్'లో ప్రతిభ చూపిన పోలీసులకు సీపీ అభినందనలు!

**మన దునియా,సిద్దిపేట:సెప్టెంబర్ 13**

సిద్దిపేట గత కొంతకాలంగా కోహెడ మండల పరిధిలో జరుగుతున్న వరుస దొంగతనాలకు పాల్పడిన దొంగలను పట్టుకోవడంలో ప్రదర్శన కనబరిచిన,శాంతిభద్రతల పరిరక్షణలో మరియు నేరాల నియంత్రణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులను, సిబ్బందిని ప్రోత్సహించేందుకు ప్రవేశపెట్టిన 'సీపీ కనెక్ట్' కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.గత కొంతకాలంగా కోహెడ మండల పరిధిలో జరుగుతున్న వరుస దొంగతనాలు, ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనాలకు ,పాల్పడుతున్న దొంగలను కొట్టుకోవడంలోఅద్భుతమైన ప్రతిభ కనబరిచిన క్రింది పోలీసు సిబ్బందిని సీపీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేసినారు. ప్రశంసా పత్రం అందుకున్న వారి లో శ్రీధర్, హుస్నాబాద్ సీఐ, సంపత్ , కోహెడ హెడ్ కానిస్టేబుల్, జి వేణు , కోహెడ కానిస్టేబుల్, లింగ స్వామి హోమ్ గార్డ్ లు ఉన్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## అన్నభట్లవారిపాలెం వద్ద రోడ్డు ప్రమాదం

**మద్యం మత్తులో అతివేగంగా కారు నడుపుతూ మట్టి కుప్పను ఢీకొన్న వైనం**

**అదుపుతప్పి పల్టీలు కొట్టిన కారు.. ఇద్దరికి గాయాలు**

**108 వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తరలింపు**



అన్నభట్లవారిపాలెం సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చీరాల నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు మద్యం మత్తులో అతివేగంగా ప్రయాణిస్తూ అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న మట్టి కుప్పను ఢీకొట్టింది.మట్టి కుప్పను ఢీకొన్న అనంతరం కారు అదుపుతప్పి పల్టీలు కొట్టడంతో ప్రమాదం సంభవించింది. ప్రమాద సమయంలో కారులో ఇద్దరు వ్యక్తులు మాత్రమే ప్రయాణిస్తున్నారు. వీరిద్దరూ హైదరాబాద్‌కు చెందినవారిగా సమాచారం.ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికీ గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మద్యం మత్తులో అతివేగంగా వాహనం నడపడం వల్లే కారు అదుపుతప్పి ప్రమాదానికి గురైనట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పల్నాడు జిల్లా: కొండవీడు ఘాట్‌రోడ్డులో తప్పిన పెను ప్రమాదం.. కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొన్న స్కూల్ బస్సు!

పల్నాడు జిల్లాలో తృటిలో ఘోర ప్రమాదం తప్పింది. ఎడ్లపాడు మండలం కొండవీడు ఘాట్‌రోడ్డులో విద్యార్థులతో వెళ్తున్న పాఠశాల బస్సు అదుపుతప్పి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టింది. సత్తెనపల్లికి చెందిన పాఠశాల బస్సు విద్యార్థులను తీసుకెళు ్తండగా ఈ ఘటన చోటుచేసుకుంది.

ప్రమాదం జరిగిన తీరు..

ఘాట్‌రోడ్డులోని ఒక ప్రమాదకరమైన మలుపు వద్ద బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్‌ను బలంగా ఢీకొట్టింది. ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసమైనప్పటికీ, ఆ సమయంలో విద్యుత్ సరఫరా వెంటనే నిలిచిపోవడం, పెద్ద ఎత్తున షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరగకపోవడంతో పెను ముప్పు తప్పింది. లేదంటే భారీ ప్రాణనష్టం జరిగే అవకాశం ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

స్థానికుల చొరవతో సురక్షితంగా బయటపడిన చిన్నారులు:

ప్రమాద శబ్దం విని వెంటనే అప్రమత్తమైన స్థానికులు క్షణం కూడా ఆలస్యం చేయకుండా ఘటనా స్థలానికి పరుగులు తీశారు. బస్సులో భయాందోళనలతో రోదిస్తున్న చిన్నారులను ఎంతో జాగ్రత్తగా కిందకు దించారు. ఈ ఘటనలో కొద్దిమంది విద్యార్థులకు స్వల్ప గాయా

## విఘ్నేశ్వరుని అనుగ్రహంతో ప్రజలకు శుభం జరగాలి : ప్రత్తిపాటి



ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలనలో ప్రజలకు నిత్య సంతోషం, రాష్టంలో తిరుగులేని అభివృద్ధిని చూస్తున్నాం. ఈ ప్రజా రంజక పాలన పదికాలాలు ఉండాలని, భావితరాలకు ఉజ్వల భవిష్యత్ అందించే మహా యజ్ఞం సఫలం చేయాలని ఆ సంకట హరుని వేడుకుంటున్నాను.ప్రతి ఇంటా ఆనందం, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని... చేపట్టే పనులన్ని విజయవంతమై కార్యసిద్ధి కలగాలని...ప్రతి ఒక్కరి హృదయం భక్తిభావం, శాంతి, స్నేహం, సహనంతో నిండిపోవాలని ఆకాంక్షిస్తున్నాను. అన్ని వర్గాల ప్రజలకు అంతులేని ఆనందం, ఆరోగ్యం, సుఖసంతోషాలు, సిరిసంపదలు, సంక్షేమం చేకూరాలని ఆ పార్వతి పుత్రుని నిండుమనసుతో వేడుకుంటున్నాను.రైతులు, కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు, మహిళలు, యువతతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ అభివృద్ధి, ఆనందం, ఐశ్వర్యంతో వర్ధిల్లాలని ఆ విఘ్నేశ్వరుని పాదపద్మాలకు నమస్కరిస్తున్నాను.సర్వ విఘ్నాలను తొలగించి, సకల శుభాలను ప్రసాదించేశ్రీ విఘ్నేశ్వరుని దివ్య అనుగ్రహం, కృపాకటాక్షాలు, ప్రజలందరిపై సదా ఉండాలని మనస్ఫూర్తిగా ఆ గణ నాధుని ప్రార్థిస్తూ...ప్రజలకు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ శ్రేణులకు, అభిమానులకు

## 7,500 కోట్ల అప్పు తీసుకోనున్న తెలంగాణ

**16న ఈ-వేలం ద్వారా తీసుకోనున్న రాష్ట్ర ప్రభుత్వం**

**మన దునియా,హైదరాబాద్, సెప్టెంబరు 13**

రాష్ట్ర ప్రభుత్వం రూ.7,500 కోట్ల అప్పు తీసుకోనుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ నెల 16న నిర్వహించే ఈ-వేలం ద్వారా రుణాన్ని సేకరించనుంది.బి 7.53 శాతం వార్షిక వడ్డీ, 13ఏళ్ల కాల పరిమితితో రూ.1,500 కోట్లు., 7.64 శాతం వార్షిక వడ్డీ, 18 ఏళ్ల కాల పరిమితితో రూ.2000 కోట్లు., 7.65 శాతం వార్షిక వడ్డీ, 23 ఏళ్ల కాల పరిమితితో రూ.2000 కోట్లు., 7.65 శాతం వార్షిక వడ్డీ, 29 ఏళ్ల కాల పరిమితితో రూ.2000 కోట్ల చొప్పున మొత్తం రూ.7,500 కోట్ల రుణాన్ని తీసుకోనుంది.






## కవ్వాల అడవుల్లో 60 మంది ఎఫ్ఆర్ఓల క్షేత్ర పర్యటన





**ఖానాపూర్ ఆర్సి మన దునియా; సెప్టెంబర్ 13:**

జన్నారం: కవ్వాల టైగర్ రిజర్వ్ పరిధిలోని జన్నారం అటవీ డివిజన్ అడవుల్లో హైదరాబాద్ దూలపల్లి తెలంగాణ ఫారెస్ట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 60 మంది ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు (ఎఫ్ఆర్ఓలు) ఆదివారం క్షేత్ర పర్యటన నిర్వహించారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కేరళ, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాలకు చెందిన శిక్షణార్థి ఎఫ్ఆర్ఓలు డిప్యూటీ డైరెక్టర్ మంజుల ఆధ్వర్యంలో గొండుగూడ గేట్-1 నుంచి కాలినడకన బైసన్ కుంటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా అటవీ పర్యావరణం, వన్యప్రాణుల ఆవాసాలు, వృక్ష, జంతు జాతులు, జీవ వైవిధ్యం, అటవీ సంరక్షణ చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటవీ రక్షణలో అధికారులు నిర్వహిస్తున్న విధులు, వన్యప్రాణుల సంరక్షణ చర్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అడవుల్లో పక్షులను వీక్షించి వాటి ఆవాసాలపై అవగాహన పొందారు. అనంతరం డాగ్ స్క్వాడ్‌ను సందర్శించి అటవీ నేరాల నియంత్రణ, వన్యప్రాణుల సంరక్షణలో శిక్షణ పొందిన జాగిలాల కీలక పాత్రను తెలుసుకున్నారు.ఈ క్షేత్ర పర్యటన ద్వారా అటవీ నిర్వహణ, జీవ వైవిధ్యం, వన్యప్రాణుల సంరక్షణపై శిక్షణార్థి అధికారులకు ప్రత్యక్ష అనుభవం లభించింది.కార్యక్రమంలో స్థానిక ఎఫ్‌డీఓ రామ్మోహన్, ఎఫ్ఆర్ఓ బాబా ఖాదర్ వలీ, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పి.మమత, ఫారెస్ట్ సెక్షన్, బీట్ అధికారులు ఎం.శంకర్, ఎల్.అనిల్ నాయక్, రవి నాయక్, సంతోష్, టీఏ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ పనులు!

**మన దునియా,ఆదిలాబాద్ జిల్లా:సెప్టెంబర్ 13**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతోపాటు మొత్తం ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన ఆదిలాబాద్ విమానా శ్రయం ఏర్పాటు శర వేగంగా అడుగులు పడుతున్నాయి, వాణిజ్యపరంగా, వ్యూహాత్మకంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాంతం లో జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ ప్రాజెక్టును అతి త్వర లో పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. న్యూఢిల్లీలో శనివారం సాయంత్రం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమాన యాన మంత్రి కె.రామ్మోహన్ నాయుడుతో కలిసి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి, నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్ష లో ఈ ప్రాజెక్టుపై పలు కీలక నిర్ణయా లు తీసుకున్నారు.

ప్రాజెక్టుకు నోడల్ ఆఫీసర్ల నియామకం..

ప్రాజెక్టు పురోగతిని వేగవంతం చేసేందు కు రక్షణశాఖ, పౌర విమానయాన శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే వారంలోగా ఒక్కో నోడల్ ఆఫీసర్ ను నియమించాలని నిర్ణయించారు. జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్‌కు సంబం ధించిన డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూప కల్పన ప్రక్రియను త్వరగా పూర్తి చేయా లని అధికారులను ఆదేశించారు. ఉత్తర తెలంగాణలో పౌర విమానయాన సౌకర్యాలు పెంచడం తో పాటు దేశ రక్షణ సామర్థ్యాలను బలో పేతం చేసేందుకు ఆదిలాబాద్ వ్యూహాత్మకంగా అత్యంత కీలకమని, దీని అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు.



అదనంగా 1,500 ఎకరాల భూమి సేకరణ..

ఈ విమానాశ్రయం కోసం 2.75 కిలోమీటర్ల రన్‌వే నిర్మించనున్నారు. ఐఏఎఫ్ వద్ద ఉన్న 369.45 ఎకరాలకు అదనంగా తెలంగాణ ప్రభుత్వం మరో 1,500 ఎకరాల భూమిని సేకరించ నుంది. ఇక్కడ ట్రై నర్ ఎయిర్ క్రాఫ్ట్‌లు, హ్యాంగర్స్, ట్రైనింగ్ అండ్ మెయింటెనెన్స్ సదుపాయాలతో పాటు.ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండి యా ఆధ్వర్యంలో ఆధునిక సివిల్ టెర్మినల్, 'మెయింటె నెన్స్ అండ్ రిపేర్ ఆపరేషన్స్'ఫెసిలిటీని ఏర్పాటు చేయనున్నారు. ఏళ్ల నిరీక్షణ తుది దశకు చేరిందని, ఈ ప్రాజెక్టుతో ఉత్తర తెలంగాణ రూపురేఖ లు మారనున్నాయని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## వినాయక నిమజ్జనం ప్రశాంతంగా.. సురక్షితంగా జరుపుకుందాం కమలాపురం ఎస్ఐ శ్రీనివాసులు

**మన దునియా,కమలాపురం,సెప్టెంబర్ 13**

వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ, నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కమలాపురం ఎస్ఐ శ్రీనివాసులు కోరారు.ముఖ్యంగా యువత నిమజ్జన కార్యక్రమంలో కీలక పాత్ర పోషించాలని, అత్యుత్సాహం చూపించడం కాదు.. బాధ్యతగా వ్యవహరించడమే నిజమైన పండుగ స్ఫూర్తి అని సూచించారు. మద్యం, గంజాయి వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఇతర యువతకు కూడా ఆదర్శంగా నిలవాలని కోరారు.నిమజ్జన ర్యాలీల సమయంలో ద్విచక్ర వాహనాలను అతివేగంగా నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం, వాహనాలకు సైలెన్సర్లు తొలగించి అధిక శబ్దాలు చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ట్రాక్టర్లు, ఇతర వాహనాలకు సైలెన్సర్లు తొలగించి ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా శబ్దాలు చేయరాదన్నారు.అదేవిధంగా బాణసంచా కాల్చే సమయంలో ఇతరులకు ప్రమాదం లేదా ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పండుగ పేరుతో రోడ్లపై ప్రమాదకర విన్యాసాలు చేయడం, ఇతరులను ఇబ్బంది పెట్టడం ఏమాత్రం సమంజసం కాదన్నారు.నిమజ్జనానికి వెళ్లే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నారులు, మహిళలు, వృద్ధుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్ఐ సూచించారు. నీటి వనరుల వద్ద పోలీసుల సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు."యువత చేతిలో వేగం కంటే బాధ్యత గొప్పది.. శబ్దం కంటే సంస్కారం గొప్పది.. అత్యుత్సాహం కంటే ప్రాణం విలువైనది. మనం ఆనందంగా జరుపుకునే పండుగ.. మరో కుటుంబానికి కన్నీటిని మిగల్చకూడదు" అని ఎస్ఐ శ్రీనివాసులు అన్నారు.వినాయక మండపాల నిర్వాహకులు విద్యుత్ విషయంలో కూడా అప్రమత్తంగా ఉండాలని, నాణ్యమైన వైర్లు ఉపయోగించి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు."వినాయకుడికి వీడ్కోలు పలికే రోజు.. మనలోని చెడు అలవాట్లకు కూడా వీడ్కోలు పలుకుదాం. నిమజ్జనం ముగిసిన తర్వాత ప్రతి యువకుడు సురక్షితంగా తన ఇంటికి చేరి, తన కుటుంబ సభ్యుల ముఖంలో చిరునవ్వు చూడగలిగితే అదే నిజమైన విజయోత్సవం."కావున ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరిస్తూ, భక్తి, క్రమశిక్షణ, సోదరభావంతో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఐ శ్రీనివాసులు పిలుపునిచ్చారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం



# ఈనెల 15న ఇన్ సర్వీస్ టెట్ ప్రాథమిక కి విడుదల!

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 13**

తెలంగాణలో ఇన్‌సర్వీస్ టీచర్లకు నిర్వహించిన టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ కు సంబంధించిన ప్రాథ మిక 'కీ'ని సెప్టెంబరు 15న విడుదల చేయనున్న ట్లు పరీక్ష కన్వీనర్ గాజర్ల రమేశ్ తెలిపారు. పరీక్షకు హాజరైన అభ్యర్థులు ప్రాథమిక కీపై అభ్యంతరాలను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం కల్పించను న్నట్లు వెల్లడించారు. సెప్టెంబరు 8, 9 తేదీల్లో ఇన్‌సర్వీస్ టీచర్ల కోసం టెట్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 24,986 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 22,477 మంది పరీక్షకు హాజరయ్యారు.సెప్టెంబరు 15న ప్రాథమిక "కీ విడుద లైన అనంతరం అభ్యర్థులు తమ అభ్యంతరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. సెప్టెంబరు 15 నుంచి అక్టోబరు 1వ తేదీ వరకు అభ్యంతరాల ను స్వీకరించనున్న ట్లు కన్వీనర్ తెలిపారు. అభ్యర్థులు ప్రాథమిక కీని పరిశీలించి, ఏదైనా ప్రశ్నకు సంబంధించిన సమాధానంపై అభ్యంతరం ఉంటే.. నిర్దేశిత గడువులోగా సంబంధిత ఆధారాల తో ఆన్‌లైన్‌లో



అభ్యంతరం నమోదు చేసుకోవాలని అధికా రులు సూచించారు. గడువు ముగిసిన తర్వాత వచ్చిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉండదు

# ప్రీ ప్రైమరీ స్కూల్ ఇన్స్ట్రక్టర్, ఆయాల జీతాలు చెల్లించాలి

**న్యాయమైన డిమాండ్ లు పరిష్కరించాలి**

**మన దునియా,కరీంనగర్: సెప్టెంబర్13**

గత మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న ప్రీ ప్రైమరీ స్కూల్ ఇన్స్ట్రక్టర్ లు, ఆయాల జీతాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఆయాల యూనియన్ రాష్ట్ర న్యాయ సలహాదారు జక్కనపల్లి గణేష్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ఎం.లక్ష్మణ్ లు డిమాండ్ చేసారు. పట్టణంలోని స్నేహ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ లో జరిగిన యూనియన్ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఇన్స్ట్రక్టర్, ఆయాలలకు పని సమయాన్ని తగ్గించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. వర్కర్ లకు ఎంప్లాయ్ స్టేట్ ఇన్సూరెన్స్, ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రస్తుత వేతనాలు తక్కువగా ఉన్నాయని, కనీస వేతన చట్టం ప్రకారం జీతాలను సవరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అడ్హాక్ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ గా సుమయా సధాఫ్, కో కన్వీనర్ లుగా గుండ మమత, ఇటికాల ధనూజ, జవ్వాజి శ్రావ్య, బర్రె




మౌనిక, దొంత అనిత, మేడి మౌనిక, అడప భాగ్యలక్ష్మి, జాయింట్ కన్వీనర్ లుగా ఈదురు పద్మ, అక్కల మౌనిక, ఐతం మమత, పారిపల్లి శ్రీలత లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ పాఠశాలల వర్కర్ లు కే.శ్యామల, పీ.కవిత, బీ.రవళి, మౌనిక, మమత, శిరీష, అనిత, సౌజన్య, రజిత, లత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి ఫారెస్ట్ రేంజ్‌లో వరుస సస్పెన్షన్లు.. సెక్షన్ ఆఫీసర్ విక్కీ మార్టిన్‌పై వేటు

**కామారెడ్డి జిల్లా మన దునియా ప్రతినిధి :**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఫారెస్ట్ రేంజ్‌లో అటవీ భూముల ఆక్రమణలు, చెట్ల నరికివేతలను అడ్డుకోవడంలో నిర్లక్ష్యంపై బొల్లారం సెక్షన్ ఆఫీసర్ విక్కీ మార్టిన్ సస్పెండ్ అయ్యారు. ఎల్లారెడ్డి ఫారెస్ట్ రేంజ్‌లో వరుస సస్పెన్షన్లు.. సెక్షన్ ఆఫీసర్ విక్కీ మార్టిన్‌పై వేటులింగంపేట: కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఫారెస్ట్ రేంజ్‌లో అటవీ భూముల ఆక్రమణలు, చెట్ల నరికివేతలను అడ్డుకోవడంలో నిర్లక్ష్యం వహించారన్న కారణంతో అటవీ శాఖ సిబ్బందిపై వరుసగా సస్పెన్షన్ చర్యలు తీసుకుంటున్నారు. తాజాగా బొల్లారం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ విక్కీ మార్టిన్ సస్పెన్షన్‌కు గురయ్యారు. బొల్లారం సెక్షన్ పరిధిలోని ఎక్కపల్లి తండా, ఎక్కపల్లి, పర్మల్ల, శెట్పల్లి అటవీ బీట్లలో అడవుల నరికివేత, అటవీ భూముల ఆక్రమణలను నిరోధించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న కారణంతో విక్కీ మార్టిన్‌పై ఈ చర్య తీసుకున్నట్లు తాజా నివేదిక పేర్కొంది. డీఎఫ్ఓ తనిఖీతో వెలుగులోకి వచ్చిన వ్యవహారం ఈ నెల 1న కామారెడ్డి జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ త్రివేది బొల్లారం సెక్షన్ పరిధిలోని ఎక్కపల్లి తండా అటవీ ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించారు. తనిఖీల సందర్భంగా ఎకరాల కొద్దీ అటవీ భూములు ఆక్రమణకు గురికావడంతో పాటు చెట్ల నరికివేత జరిగినట్లు వార్తా నివేదికల్లో వెల్లడైంది. అటవీ ప్రాంతాల్లో ఆక్రమణలు, చెట్ల నరికివేతలు జరుగుతున్నప్పటికీ వాటిని అడ్డుకోవడంలో సంబంధిత సిబ్బంది విఫలమయ్యారనే అంశాన్ని డీఎఫ్ఓ తీవ్రంగా పరిగణించినట్లు నివేదికలు పేర్కొన్నాయి. అక్కడికక్కడే బీట్ ఆఫీసర్‌పై సస్పెన్షన్ డీఎఫ్ఓ తనిఖీల సందర్భంగా శెట్పల్లి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్యాంసుందర్‌ను సస్పెండ్ చేశారు. శెట్పల్లి, పర్మల్ల, ఎక్కపల్లి తండా అటవీ ప్రాంతాల్లో చెట్ల నరికివేత, ఫారెస్ట్ భూముల ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై స్థానిక అటవీ సిబ్బంది చర్యలు తీసుకోకపోవడంపై డీఎఫ్ఓ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సెప్టెంబర్ 3న వెలువడిన నివేదిక పేర్కొంది. అదే సమయంలో బొల్లారం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ విక్కీ మార్టిన్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పీసీసీఎఫ్‌కు డీఎఫ్ఓ సిఫారసు చేసినట్లు అప్పటి వార్తలో వెల్లడైంది. వారం రోజుల్లోనే సిఫారసు నుంచి సస్పెన్షన్‌కు సెప్టెంబర్ 3న విక్కీ మార్టిన్‌పై చర్యలకు సిఫారసు చేసినట్లు వార్త వెలువడగా, సెప్టెంబర్ 13న ఆయన సస్పెన్షన్‌కు గురైనట్లు తాజా నివేదిక పేర్కొంది. డీఎఫ్ఓ సిఫారసు అనంతరం పీసీసీఎఫ్ స్థాయిలో చర్యలు తీసుకున్నట్లు నివేదిక తెలిపింది. ఒకే అటవీ ప్రాంతానికి సంబంధించిన వ్యవహారంలో ముందుగా శెట్పల్లి బీట్ ఆఫీసర్ శ్యాంసుందర్, ఆ తర్వాత అదే సెక్షన్‌కు సంబంధించిన బొల్లారం సెక్షన్ ఆఫీసర్ విక్కీ మార్టిన్ సస్పెన్షన్‌కు గురికావడం స్థానికంగా చర్చకు దారితీసింది. అటవీ భూముల పరిరక్షణపై ఉన్నతాధికారుల దృష్టి సెప్టెంబర్ 3న వచ్చిన నివేదిక ప్రకారం ఎల్లారెడ్డి రేంజ్‌పై డీఎఫ్ఓ ప్రత్యేకంగా దృష్టి సారించి ఫీల్డ్ విజిట్లు నిర్వహిస్తూ సిబ్బంది పనితీరును పరిశీలిస్తున్నారు. అటవీ భూముల ఆక్రమణలపై ఫిర్యాదులు రావడంతో క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేస్తున్నట్లు ఆ నివేదికలో పేర్కొన్నారు.ఎక్కపల్లి తండా, ఎక్కపల్లి, పర్మల్ల, శెట్పల్లి ప్రాంతాల్లో ఆక్రమణలు, చెట్ల నరికివేతలు గుర్తించిన నేపథ్యంలో సంబంధిత సిబ్బంది విధుల నిర్వహణపై ఉన్నతాధికారులు ప్రశ్నలు లేవనెత్తినట్లు తాజా, గత వార్తా నివేదికలు సూచిస్తున్నాయి.ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధారాల ప్రకారం శ్యాంసుందర్, విక్కీ మార్టిన్‌లపై తీసుకున్న సస్పెన్షన్ చర్యలు మాత్రమే స్పష్టంగా ధృవీకరించబడ్డాయి. మరికొందరు అధికారులు లేదా సిబ్బందిపై కూడా చర్యలు ఉంటాయన్న అంశానికి స్పష్టమైన ధృవీకరణ లేనందున దానిని నిర్ధారిత వార్తగా పేర్కొనడం లేదు




# తెలంగాణలో మారిపోయిన వాతావరణం.. రానున్న రెండురోజులు భారీ వర్షాలు.. ఈ జిల్లాలకు అలర్ట్

**తెలంగాణలో మళ్ళీ భారీ వర్షాలు**

**రానున్న రెండు రోజులు అలర్ట్**

**పలు జిల్లాలకు హెచ్చరికలు జారీ**

**తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది.**

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 13**



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. నగరాలు, గ్రామాలు తేడాలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. గత కొంతకాలంగా ఉక్కపోతగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా చల్లగా మారి వర్షాలు మొదలయ్యాయి. ఈ మార్పుతో ఉపశమనం లభించినప్పటికీ, మరోపక్క రాకపోకలకు ఆటంకం కలగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బి

**రానున్న రెండు రోజులు భారీ వర్షాలు:**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం, రానున్న రెండు రోజుల పాటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరుతో పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**ఈ జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్‌లు:**

ఉమ్మడి ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు వాతావరణ శాఖ భారీ వర్ష హెచ్చరికలు జారీ చేసింది. ఈ జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉన్నందున అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రాకూడదని అధికారులు స్పష్టం చేశారు.

# ఖమ్మం గుమ్మంలో నేడు జనసేన పార్టీ శంఖారావం సభ

**మన దునియా,ఖమ్మం జిల్లా:సెప్టెంబర్ 13**



తెలంగాణలో జనసేన పార్టీని బలోపేతం చేసే ప్రక్రియలో భాగంగా ఆదివారం ఖమ్మం గడ్డపై జనసేన ఉమ్మడి ఖమ్మం జిల్లా శంఖారావసభ నిర్వహిస్తున్నట్లు జనసేన నేత నల్గొండ, వరంగల్, ఖమ్మం,పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సభకు ఉమ్మడి జిల్లా నుంచి కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన రెండువేల మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు.ఖమ్మంలోని ఎంబి గార్డెన్స్‌లో ఈ కార్యక్రమం నిర్వ హించనున్నారు. జనసేనపార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయడంతో పాటు తెలంగాణలో ప్రజా సమస్యలపై పోరాటాన్ని బలోపే తం చేయడమే ఈ సభ ప్రధాన లక్ష్యంగా జనసేన నేతలు చెబుతున్నారు. రాష్ట్రంలో పార్టీ భవిష్యత్ కార్యాచర ణ, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన ఉద్య మాలు, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే అంశాలపై సభలో చర్చించే అవకాశం ఉంది. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాలకు చెందిన జనసేన నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. తెలంగాణలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలో పేతం చేసే దిశగా ఈ శంఖారావం సభ కీలకంగా మారుతుం దని పార్టీ నేతలు భావిస్తున్నారు. .

# వెంబడించి బైక్ ను ఢీ కొట్టిన కారు!

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 13**

కారు సైడ్ అద్దానికి బైక్ తాకిందనే కోపంతో ఓ డ్రైవర్ బైకు ను వెంబడించి మరి కారుతో ఢీకొట్టాడు దీంతో బైక్ పై ఉన్న దంపతులు కింద పడి గాయాల పాలయ్యారు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటన వివరాలు..నగరంలోని బోర బండకు చెందిన రాజశేఖర్ రెడ్డి,అనే వ్యక్తి తన భార్య వసుంధరను రాయదుర్గంలోని కార్యాలయంలో దింపేందుకు ఈనెల 7న ఇంటి నుంచి బైక్ పై బయలుదేరారు. అయ్యప్ప సొసైటీ సమీపంలో ఫ్రీ లెఫ్ట్ తీసుకుంటుండగా బైకు ముందు వెళ్తున్న ఓ కారు సైడ్ అద్దానికి స్వల్పంగా తాకింది, కారు అద్దానికి బైక్ తాకిందనే కక్షతో కారు డ్రైవర్ బైకును వెనుక నుంచి వెంబ డించి ఢీకొట్టాడు. దీంతో అదుపు తప్పిన బైక్ ముందున్న మరో కారు ను ఢీ కొట్టి కిందపడిపోయింది, దీంతో బైక్ పై ఉన్న భార్యాభర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు ఈ నెల 10న పోలీసులకు ఫిర్యాదు చెయ్యగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## పర్యాటకులతో సందడిగా మారిన బోగత నయాగారా జలపాతం

**మన దునియా, వాజేడు ,ఆగస్టు 13**



ములుగు జిల్లా వాజేడు మండలంలోని చీకుపల్లి గ్రామం వద్ద ఉన్న తెలంగాణ జలపాతం ఆదివారం సెలవు దినం కావడంతో పర్యాటకులతో కిటకిటలాడింది జలపాతాన్ని చూసేందుకు భారీ సంఖ్యలో స్కూల్ పిల్లలు ఫ్యామిలీ ప్రేమ జంటలు బైక్ రైడర్స్ ప్రశాంతమైన వాతావరణంలో ఎంజాయ్ చేస్తూ కేరింతలు కొడుతూ ఆనందం వ్యక్తం చేశారు చాలా ఎత్తు నుండి జాలు వారుతున్న నీటిని చూసి అందాలను తిలకిస్తూ సెల్ఫోన్లో సెల్ఫీలు దిగుతూ జలపాతం కింద ఉన్న నీటి కోలన్లో స్నానాలు చేస్తూ పర్యాటకులు ఆనందం వ్యక్తం చేశారు

## ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి వినాయక చవితి సందర్భంగా రద్దు

**మన దునియా , వాజేడు,ఆగస్టు 13**



వాజేడు మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం వినాయక చవితి పండుగ సందర్భంగా సెప్టెంబర్ 14వ తేదీ సోమవారం నిర్వహించడం లేదని వాజేడు ఎంపీడీవో కృపాకర్ తెలిపారు మండలంలోని ప్రజలు గమనించి సోమవారం కార్యాలయానికి రావద్దని తిరిగి వచ్చే సోమవారం నుండి యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు ఏవైనా సమస్యలు ఉంటే మళ్ళీ వచ్చే సోమవారానికి ప్రజావాణికి రాగలరని అన్నారు

## విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలి..!!

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు**

**మన దునియా,కడప,సెప్టెంబర్ 13**



శ్రీ గణనాథుని ఆశీస్సులతో జిల్లా ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, సంప్రదాయం, ఆత్మీయతలతో వినాయక చవితి వేడుకలను ఆనందంగా నిర్వహించుకోవాలని, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పొరుగువారితో కలిసి సోదరభావంతో పండుగ జరుపుకోవాలని కోరారు. పండుగ వేళ ప్రజల భద్రత, ప్రశాంతతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, శబ్ద కాలుష్యానికి దూరంగా ఉంటూ చిన్నారులు, వృద్ధులు, మహిళలు, అనారోగ్యంతో ఉన్నవారి పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ సహజ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను వినియోగించాలని జిల్లా కలెక్టర్ కోరారు. నీటి వనరులు కలుషితం కాకుండా నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాలని, పర్యావరణానికి హాని కలిగించే పదార్థాలను నివారించాలని సూచించారు. మన భక్తి ప్రకృతికి భారం కాకుండా, భవిష్యత్ తరాలకు మేలు చేసేలా ఉత్సవాలను నిర్వహించడమే నిజమైన పండుగ స్ఫూర్తి అన్నారు. గణనాథుని కృపతో జిల్లాలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రైతుల కుటుంబాల్లో సిరిసంపదలు, ప్రతి ఇంటా ఆరోగ్యం, ఆనందం నెలకొనాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రజల ఐక్యత, భాగస్వామ్యం, బాధ్యతాయుతమైన సహకారంతో వైఎస్ఆర్ కడప జిల్లా అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆయన కోరారు..

## కడప జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు,..!!

**జిల్లా ఎస్ పి షెల్కే నచికేత్ విశ్వనాథ్..**

**మన దునియా,కడప జిల్లా: సెప్టెంబర్ 13**




వినాయక చవితి పర్వ దినాన్ని పురస్కరించుకుని వై.ఎస్.ఆర్. కడప జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బంది, మీడియా మిత్రులకు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్,హృదయపూర్వక శు భాకాంక్షలు,తెలియ జేశారు.జిల్లా ప్రజలందరికీ సకల శుభాలుకలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. గణనా థుడి ఆశీస్సులతోజిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలషించారు.వి నాయక చవితి వేడు కలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలను ప్రశాంతంగా, ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మట్టి వినాయక ప్రతిమలను పూజించి పర్యావరణాన్నిపరిరక్షించడం తో పాటు, కోసం పర్యావరణహితంగా పండుగను జరుపుకో వాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# సహారా బాధితులకు డబ్బులు వెంటనే చెల్లించాలని రౌండ్ టేబుల్ సమావేశం





**ఉమ్మడి, నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

ధర్పల్లి మండల కేంద్రంలో సహారా ఇండియా సంస్థలో పేద మధ్యతరగతి ప్రజలు పొదుపు చేసుకున్న దేశంలో 13 కోట్ల సహారా బాధితులకు 3 లక్షల కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ బిజెపి బహుజన సమాజ్ పార్టీ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ బీసీ ఎస్సీ ఎస్టీ పార్టీల నాయకులు పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార పార్టీ ప్రతినిధి చెలిమెల నరసయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో అవసరాలకు పనికొస్తాయని కొండంత ఆశతో పేద మధ్య తరగతి ప్రజలు పొదుపు చేసుకుంటే సహార సంస్థ టైంలో చెల్లించకపోవడంతో కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేయడం మూలంగా వేలాదిమంది ఖాతాదారులు వందలాది మంది ఏజెంట్లు సొసైడ్ చేసుకొని చనిపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ధర్పల్లి మాజీ సర్పంచ్ మిట్టపల్లి గంగారెడ్డి మాట్లాడుతూ వడ్డీ రేట్లు అధికం చూపెడుతూ పేద ప్రజల్ని ఆకర్షిస్తూ డిపాజిట్లు సేకరించిన తర్వాత ప్రభుత్వ అండదండలతో ప్రజల్ని మోసం చేస్తున్నారని ప్రైవేట్ సంస్థలపై ప్రభుత్వన్నిగా లేకపోవడం మూలంగానే ఇట్లాంటి తప్పిదాలు జరుగుతున్నాయని విమర్శించారు. బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షులు లోలం గంగారెడ్డి మాట్లాడుతూ ప్రజల అమాయకత్వాలను ఆసరా చేసుకుని పుట్టగొడుగుల ప్రైవేటు కంపెనీలు అరచేతిలో వైకుంఠం చూపెడుతూ ఆర్థికంగా ప్రజల్ని నష్టం చేస్తూ పెట్టుబడిదారుల ఆస్తులు మాత్రం పెంచుకుంటున్నారని 13 కోట్ల పేద మధ్యతరగతి ప్రజలపై ప్రేమ ఉంటే వెంటనే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి ఖాతాదారులు డబ్బులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాల జిల్లా నాయకుడు మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారుల ఆస్తులను పెంచడానికె ఉన్నాయని ప్రజల కష్టాలను తీర్చడం కోసం లేవని సహారా సంస్థలో బడుగు బలహీన వర్గాల ప్రజలు పొదుపు చేసుకుంటే గద్దలాగా దోచుక తింటున్నారని ఆదాని అంబానీ ఆస్తులు పెంచడానికి కేంద్ర ప్రభుత్వం పని చేస్తుంది తప్ప పేదల కోసం కాదని అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల నాయకులు అనిల్ మాట్లాడుతూ దేశంలో 80 శాతం పేద ప్రజల కష్టాజితన్నీ 20 శాతం ఉన్న ధనవంతులు పరోక్షంగా దోచుకుంటున్నారని వెయ్యిల కోట్ల రూపాయలను నేషనల్ బ్యాంకుల ద్వారా కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు రుణమాఫీ చేస్తున్నారని, పేదవాడు పొదుపు చేసుకున్న డబ్బులు మాత్రం వారికి ఇవ్వడానికి ప్రభుత్వానికి చేతులు రావడం లేదని అన్నారు. సహారా ఇండియా బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి బాలయ్య మాట్లాడుతూ పొదుపు చేసుకున్న డబ్బులు ఇవ్వాలని గత ఐదు సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వం పై పోరాటం చేస్తున్న చెవిటి వాని ముందు శంకు దినట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఖాతాదారుల డిమాండ్లను పెడచెవున పెడుతూ 13 కోట్ల ఖాతా రుల్ని మోసం చేస్తుందని అన్నారు సుప్రీంకోర్టులో 2012 నుంచి ఇప్పటివరకు కేసును నాల్చడం వల్ల ఎన్నో కుటుంబాలు బజారున పడ్డాయి ఎన్నో కుటుంబాల్లో విషాదాలు మిగిలాయి కోర్టు ముందు ధర్నా చేసిన వినిపించుకోకుండా కోర్టు కాలయాపన చేయడం తగదు. న్యాయం కోసం కోర్టులు పనిచేస్తున్నాయని చెబుతున్నప్పటికీ పేదవారికి న్యాయం చేయడంలో కింది కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు విఫలమవుతున్నాయని అన్నారు.సహారా ఇండియా యొక్క ఆస్తుల్ని ఆదానికి అప్పగించాలని లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు కాలయాపన చేస్తున్నట్లు అర్థమవుతుంది.ఇప్పటికైనా దేశంలో 13 కోట్ల పేద మధ్యతరగతి ప్రజల డబ్బుల్ని సహార ఆస్తుల్ని అమ్మి ప్రతి ఖాతాదారునికి అందే విధంగా కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల భవిష్యత్తులో జరిగే ఎలక్షన్లలో తగిన గుణపాఠం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాం . ఈ కార్యక్రమంలో సహారా బాధితులు సురేష్ లక్ష్మీనరసయ్య కిషన్ తదితరులు పాల్గొన్నారు

# రేపు గడప గడపనా గణనాథుడు ఊరూరా వినాయక చవితి శోభ!

**ఉత్సాహంలో భక్తులు.. పిల్లల హడావుడి**

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 13**

భాద్రపద శుద్ధ చతుర్థిని పురస్కరించుకుని రేపు వినాయక చవితి పండుగను జరుపుకోవడానికి పల్లెలు, పట్టణాలు సిద్ధమయ్యాయి. వీధి వీధినా, వాడ వాడనా తొండమునాయకుడు కొలువుదీరనున్నాడు. నెల రోజుల క్రితం నుంచే ప్రతిష్టాత్మక మండపాల నిర్వహణకు కమిటీలు సిద్ధం కాగా, పందిళ్ల అలంకరణలు, రంగురంగుల విద్యుత్ దీపకాంతులతో బస్తీలు కొత్త శోభను సంతరించుకున్నాయి. మార్కెట్లలో పత్రాలు, పండ్లు, మట్టి గణపతుల కొనుగోలుతో భక్తుల హడావుడి నెలకుంది. ముఖ్యంగా చిన్నారులు విగ్రహాల ఎంపిక నుంచి మండపాల అలంకరణ వరకు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.ఉత్సవాల వేళ జాగ్రత్తలు తప్పనిసరి: విద్యుత్ శాఖ అధికారులు నవరాత్రి ఉత్సవాల వేళ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు హెచ్చరించారు. తాత్కాలిక కనెక్షన్లు గణేష్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా విద్యుత్ శాఖ నుంచి తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ మాత్రమే వినియోగించాలి. వైరింగ్ నాణ్యత: నాసిరకం వైర్లు, జాయింట్లు ఉన్న వైర్లను వాడకూడదు. కనెక్షన్ల కోసం ఐఎస్ఐ మార్కు ఉన్న వైర్లను మాత్రమే ఉపయోగించాలి. సురక్షిత దూరం: విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్ల సమీపంలో మండపాలను ఏర్పాటు చేయరాదని, వర్షం పడితే తడి గోడలు లేదా ఇనుప స్తంభాలను తాకకుండా జాగ్రత్త పడాలని సూచించారు.



గట్టి భద్రతా చర్యలు: పోలీస్ యంత్రాంగం ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసింది.

ససిటివీ కంట్రోల్: ప్రసిద్ధ మండపాలతో పాటు ముఖ్యమైన కూడళ్లలో సిసి కెమెరాల నిఘా ఉంచారు.

డిజె ఆంక్షలు: రాత్రి వేళల్లో శబ్ద కాలుష్యం కాకుండా సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం మైక్ సెట్లు, సౌండ్ సిస్టమ్‌లపై పరిమితులు విధించారు.

శాంతిభద్రతలు: మండపాల నిర్వహకులు పోలీసుల సూచనలు పాటిస్తూ శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

**జిల్లా స్థాయి బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత బాధవత్ ప్రకాష్ నాయక్‌కు అభినందనలు**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా, జన్నారం ;సెప్టెంబర్ 13:**

మంచిర్యాల జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న కామన్‌పల్లి హైస్కూల్ సోషల్ ూూ ఉపాధ్యాయులు బాధవత్ ప్రకాష్ నాయక్‌ను లంబాడి హక్కుల జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, విద్యారంగంలో విశేష సేవలు అందించినందుకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై అవార్డు అందుకున్న ప్రకాష్ నాయక్‌ను లంబాడి హక్కుల జాగృతి ప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థుల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తూ, మారుమూల ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రకాష్ నాయక్‌కు లభించిన ఈ పురస్కారం ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది బానావత్ సంతోష్, బానావత్ రాములు నాయక్, లకావత్ నందు నాయక్, జరుపుల ధర్మ నాయక్, సర్పంచ్ సక్రు నాయక్, బాధవత్ సత్యనారాయణ, లకావత్ తిరుపతి, బుక్య సంతోష్ నాయక్ తదితరులు పాల్గొని ప్రకాష్ నాయక్‌కు అభినందనలు తెలిపారు.



# జన విజ్ఞాన వేదిక కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి.

**ప్రొఫెసర్ బి వెంకట్రాంరెడ్డి**

**మన దునియా హనుమకొండ జిల్లా:సెప్టెంబర్ 13**




నయీం నగర్: జనవిజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా 6వ మహాసభలు హనుమకొండ కిషన్ పుర లోని వాగ్దేవి విద్యాసంస్థల ఆడిటోరియంలో ఆదివారం నాడు కాజీపేట పురుషోత్తం అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ మూఢనమ్మకాలు ప్రజల్లో ప్రబలడానికి కారణాలను విశ్లేషిస్తూ వీటిని రూపుమాపడానికి ప్రత్యామ్నాయాలు చేపట్టాలని, గ్రామీణ సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని అది అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని అని అన్నారు. మరో ముఖ్య అతిథి ములుగు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండ్ డాక్టర్ వలపదాసు చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుత ఆరోగ్యరంగం ధోరణులను గూర్చి విపులంగా తెలిపారు. న్యాయవాది రమేష్ బాబు, ఆచార్య కోమల్ రెడ్డి, పుల్లూరు సుధాకర్ లు సందేశాలు ఇచ్చారు. అనంతరం జరిగిన వైజ్ఞానిక సదస్సులో డాక్టర్ సురేష్ రెడ్డి ఎముకలు కీళ్ల ఆరోగ్యం గురించి, డాక్టర్ సాయికుమార్ దంతా ఆరోగ్యం గూర్చి, న్యాయ కళాశాల విశ్రాంత ఆచార్యులు విజయలక్ష్మి మహిళలు సాధికారత గురించి అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ రాములు, సుమలత, పురుషోత్తముల అధ్యక్ష వర్గం ఆధ్వర్యంలో జరిగిన ప్రతినిధుల సదస్సులో ప్రధాన కార్యదర్శి రామంచ బిక్షపతి, కార్యదర్శి నివేదికను, ఆర్థిక కార్యదర్శి పరికిపండ్ల వేణు ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు, జిల్లాలోని 14 మండలాల నుండి ప్రతినిధులు హాజరై మండలంలో జరిగిన కార్యక్రమాల నివేదికలను సమర్పించారు. రాష్ట్ర పరిశీలకులుగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు చెలిమల రాజేశ్వరరావు, రాష్ట్ర చెకుముకి కన్వీనర్ శ్రీనాథ్ లు కార్యకర్తలకు దశ దిశ నిర్దేశం చేస్తూ కార్యకర్తలకు రానున్న రెండు సంవత్సరాలలో జన విజ్ఞాన వేదిక జిల్లాలో విస్తృత ప్రజా బాల్యంలోకి వెళ్లేలా కార్యచరణ చేసేందుకు పులుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫేసర్ ఆంజనేయులు, ఆచార్య కాశీనాథ్, శ్రావణ్ కుమార్, భద్రయ్య, కనకాచారి, రాధా, సుమలత , సాగంటి మంజుల, ప్రభాకార చారి, డాక్టర్ అజయ్ కుమార్, ఉమామహేశ్వరరావు, శ్రీనివాస్, కుమారస్వామి రామకృష్ణ, బిక్షపతి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. సాంస్కృతిక బృందం వెంకటేశ్వర్లు, మొగిలి, రహమాన్ లు ఆలపించిన అభ్యుదయ గీతాలు ఆహుతలను అలరించాయి.

# ఈ దేశంలో రాజకీయాలు ఎలా ఉన్నాయంటే

**ఎవరైనా ప్రశ్నిస్తే చాలు...**
**వాడు ప్రతిపక్ష పక్షం వాడు అంటారు,**
**అభివృద్ధిని అడ్డుకునేవాడు అంటారు,**
**దేశద్రోహి అంటారు, ఇంకా ఎన్నెన్నో పేర్లు పెడతారు.**



కానీ అధికారంలో ఏ ఒక్క పక్షం కూడా మాకు కనీస అవసరాలైన మంచి చదువు, మంచి వైద్యం, మంచి రోడ్డు, తాగడానికి నీరు ఇవ్వడానికి ముందుకు రావడం లేదని ప్రజలు అడుగుతున్నారు. మా పక్షమే అభివృద్ధి అని సామాజిక మాధ్యమాల్లో, తెరల మీద ఊదరగొట్టడం తప్ప ఐదు సంవత్సరాలలో మనం ఒక నియోజకవర్గానికి ఏమి చేశామని ఎప్పుడైనా ఆలోచించారా? ఓట్లు అడగడానికి వచ్చిన శాసనసభ్యుడిని కూడా మళ్ళీ చూడలేము. ఆయనకు మద్దతు ఇచ్చిన కార్యకర్తలు కూడా ఇది పక్కాగా చేయాలని గట్టిగా అడగరు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఎన్నికలు వచ్చినప్పుడే కొన్ని పల్లెలు ఉన్నాయని రాజకీయ నాయకులకు గుర్తుకొస్తాయి. మరి ప్రజలు ఓటు వేసేది ఎందుకు? కనీస అవసరాలు కూడా తీర్చలేని వారు ఎలా మళ్ళీ మళ్ళీ ప్రజా ప్రతినిధులు అవుతున్నారు? అసలు అభివృద్ధి అంటే ఏమిటి? ప్రజలు కట్టే పన్నులు ఎటు పోతున్నాయి? ఈ పరిస్థితికి ఎవరు కారణం? కులం, మతం అనే ముసుగు వేసుకొని మనం నాయకులను ఎన్నుకోవడమా? లేక మనం ఓటు వేసిన తర్వాత తిరిగి ప్రశ్నించకపోవడమా? ఆలోచించండి... ప్రశ్నించడం తప్పు కాదు, అది మన హక్కు. మీ అభిప్రాయాన్ని తప్పకుండా చెప్పండి. మీ ఓటు మీ భవిష్యత్తుని నిర్ణయిస్తుంది, ఒక పక్షాన్ని కాదు.

# శ్రీచరణి స్పిన్ మ్యాజిక్.. 8వ సారి ఆసియా కప్ గెలిచిన టీమిండియా

మహిళల ఆసియా కప్ 2026 ఫైనల్లో భారత జట్టు అద్భుతమైన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. దుబాయ్ వేదికగా జరిగిన తుది పోరులో శ్రీలంకను 72 పరుగుల భారీ తేడాతో చిత్తు చేసి రికార్డు స్థాయిలో 8వ సారి ఆసియా ఛాంపియన్‌గా నిలిచింది. ఓపెనర్లు షఫాలీ వర్మ (68), స్మృతి మంధన (59) బ్యాటింగ్‌లో విధ్వంసం సృష్టిస్తే, యువ బౌలర్ శ్రీ చరణి (4/20) బంతితో మాయ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. భారత అమ్మాయిల జోరు ముందు లంక జట్టు ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. 184 పరుగుల లక్ష్యఛేదనలో 111 పరుగులకే ఆలౌట్ అయింది.టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టుకు ఓపెనర్లు షఫాలీ వర్మ, స్మృతి మంధాన అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. లంక బౌలర్లపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శిస్తూ ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడ్డారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు కేవలం 12.5 ఓవర్లలోనే 129 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పి భారీ స్కోరుకు బలమైన పునాది వేశారు. షఫాలీ 39 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 68 పరుగులు చేయగా, స్మృతి 39 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 59 పరుగులు సాధించింది. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు వేగంగా ఆడటంలో కాస్త తడబడినప్పటికీ, చివర్లో కమలిని కేవలం 5 బంతుల్లోనే ఓ ఫోర్, సిక్సర్‌తో 15 పరుగులు చేసింది. దీంతో భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 183 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది.అనంతరం 184 పరుగుల భారీ లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన శ్రీలంకకు ఆరంభంలోనే గట్టి దెబ్బ తగిలింది. భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు లంక బ్యాటర్లు పరుగులు చేయడానికి తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. కెప్టెన్ చమరి అటపట్టు (36) కాసేపు పోరాడినా, ఆమె ఔటయ్యాక లంక పతనం వేగవంతమైంది. ముఖ్యంగా, యువ స్పిన్నర్ శ్రీ చరణి తన అద్భుత బౌలింగ్‌తో లంక బ్యాటింగ్ ఆర్డర్‌ను కుప్పకూల్చింది. కీలకమైన హర్షిత, నీలాక్షిక, కవిష, సుగందికల వికెట్లను పడగొట్టి లంకను కోలుకోలేని దెబ్బ తీసింది. కేవలం 20 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టిన శ్రీ చరణికి, 3 వికెట్లు తీసిన దీప్తి శర్మ చక్కటి సహకారం అందించింది. దీంతో శ్రీలంక జట్టు సరిగ్గా 20 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ విజయంతో భారత మహిళల జట్టు ఆసియా కప్‌ను గర్వంగా ముద్దాడింది.

టీమిండియా మహిళల జట్టు ఇప్పటివరకు మొత్తం 8 సార్లు ఆసియా కప్ టైటిల్‌ను గెలుచుకుంది. అందులో వన్డే ఫార్మాట్ లో 4 సార్లు, టీ20 ఫార్మాట్ లో 4 సార్లు టైటిల్ గెలిచింది.

వన్డే ఫార్మాట్: 2004, 2005-06, 2006, 2008

టీ20 ఫార్మాట్: 2012, 2016, 2022, 2026

ఓవరాల్ గా 10 సార్లు ఫైనల్‌కు చేరిన భారత జట్టు 8 సార్లు ఛాంపియన్‌గా నిలవగా, మరో రెండు సార్లు రన్నరప్‌గా నిలిచింది.




# గణేష్ మంటపాల వద్ద నిబంధనలు పాటించాలి-సీఐ వెంకట నారాయణ

**బోధన్ పట్టణ ప్రతినిధి సెప్టెంబర్ 13 ( మన దునియా ) :**



నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులు తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలని సీఐ వెంకట నారాయణ సూచించారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరూ పాల్పడకూడదని హెచ్చరించారు.

ప్రధానాంశాలు:

ట్రాఫిక్ నియంత్రణ: గణేష్ మండపాల వద్ద ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకం కలగకుండా నిర్వాహకులు తగిన చర్యలు తీసుకోవాలి.

నిబంధనల అమలు: లౌడ్‌స్పీకర్ల వినియోగం, విద్యుత్ సౌకర్యాలు, మండపాల ఏర్పాటు తదితర అంశాల్లో అధికారులు ఇచ్చిన సూచనలు మరియు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలి.

శాంతిభద్రతలు: ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సీఐ కోరారు.

చట్టపరమైన చర్యలు: ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# మట్టి గణపయ్యకు బోధన్‌లో జైకొట్టిన ప్రజలు

- **5,000 ప్రతిమల ఉచిత పంపిణీ.. పర్యావరణహిత వినాయక చవితికి ప్రోత్సాహం**

**నిజామాబాద్ బోధన్ ప్రతినిధి సెప్టెంబర్ 13 (మన దునియా ):**




వినాయక చవితి వచ్చిందంటే గణనాథుడి ప్రతిమల సందడి మొదలవుతుంది. అయితే ఈసారి బోధన్‌లో పర్యావరణహిత గణపయ్యకు ప్రజలు పెద్దపీట వేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్, ఆచన్‌పల్లి ఆధ్వర్యంలో అంకు టవర్స్ వద్ద ఏకంగా 5,000 మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఆర్డీవో విజయకుమారి, ఏసీపీ శ్రీనివాస్, సీఐ వెంకటనారాయణ, తహసీల్దార్ విట్టల్ ముఖ్య అతిథులుగా హాజరై భక్తులకు ప్రతిమలను అందజేశారు. మట్టి వినాయక ప్రతిమలను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు నీటి వనరులు కాలుష్యం కాకుండా కాపాడవచ్చని నిర్వాహకులు తెలిపారు.ఉచితంగా మట్టి ప్రతిమలు అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలు ఆసక్తిగా కార్యక్రమానికి తరలివచ్చారు. పర్యావరణ పరిరక్షణ సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం బోధన్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పేట జాతీయ రహదారిపై అంధకారం... పొంచి ఉన్న ప్రమాదం

**మన దునియా,చిలకలూరిపేట**

పట్టణంలోని జాతీయ రహదారిపై గత 15 రోజులుగా విద్యుత్ దీపాలు సరిగా వెలగకపోవడంతో స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన కూడళ్లయిన సామ్రాట్ హోటల్ ప్రాంతం నుండి విజయ బ్యాంకు వరకు వీధి దీపాలు పూర్తిగా మొరాయించి అంధకారం అలుముకోగా, బెంగళూరు బేకరీ నుండి బస్టాండ్ వరకు ఉన్న లైట్లు వెలుగుతూ, ఆరిపోతూ దోబూచులాడుతున్నాయి. రద్దీగా ఉండే జాతీయ రహదారి కావడంతో రాత్రి వేళల్లో వాహనాలు అతి వేగంగాదూసుకువస్తుంటాయి. ఈ చిమ్మచీకటి, లైట్ల మినుకుమినుకు వెలుగుల కారణంగా కాలి నడకన రోడ్డు దాటే పాదచారులకు, ద్విచక్ర వాహనదారులకు ఏ క్షణాన ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనన్న భయం వెంటాడుతోంది. సుమారు 15 రోజులుగా ఈ సమస్య ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు దృష్టి సారించకపోవడం గమనార్హం. పెను ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి తక్షణమే విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేపట్టి, రహదారిపై వెలుగులు నింపాలని ప్రజలు కోరుతున్నారు.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం

## బీసీలు అన్ని రంగాల్లో ముందుండాలి.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్.




**ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు బీసీ సంఘాల సన్మానం.**

**స్థానిక సంస్థల ఎన్నికలను ఉపయోగించుకుని బీసీ లకు మరింత ప్రాతినిధ్యం సాధించాలని ఎంపీ పిలుపు.**

**బీసీల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎంపీ.**

**మన దునియా,ఏలూరు,సెప్టెంబర్ 13:**

జిల్లాలో బీసీ సామాజికవర్గ ప్రజలు, ముఖ్యంగా యువత సామాజిక, రాజకీయ రంగాలలోతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని, అభివృద్ధి చెందాలని ఎంపీ పుట్టా మహేష్ ఆకాంక్షించారు. ఏలూరు, చోదిమెళ్ళ ప్రాంతాల నుంచి వచ్చిన యాదవ, గౌడ, ఇతర బీసీ వర్గాలకు చెందిన పలువురు యువకులు, నేతలు ఆదివారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను ఆయన కార్యాలయంలో కలిశారు. బీసీ సామాజికవర్గ ప్రజల సమస్యలపై ఎంపీ మహేష్ కుమార్ యాదవ్ కు వివరించారు. ఏలూరు రూరల్ బీసీ సామాజికవర్గ జిల్లా కమిటీ ఏర్పాటుకు సహకరించాలని వారు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ ను కోరారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు మరింత భాగస్వామ్యం ఉంటుందని, బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ కి అభినందనలు తెలిపి, శాలువ కప్పి ఎంపీకి సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి నేటూరి గోపాలకృష్ణ, బీసీ సంఘం నాయకులు సిహెచ్ సురేష్, కల్లుగీత సంగం అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు, తెలుగుదేశం బీసీ విభాగం కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో సీట్ కోసం జుట్టు పట్టుకుని కొట్టుకున్న తెలంగాణ మహాలక్ష్మిలు

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 13**



పండుగలు వచ్చాయంటే చాలు బస్టాండ్,లు రైల్వే స్టేషన్లో, ప్రయాణికు లతో కిటకిటలాడడం మామూలే, ముఖ్యం గా హైదరాబాద్ నుంచి సొంత ఊర్లకు వెళ్లే బస్సుల పరిస్థితి చెప్పాల్సిన పనిలేదు అందులోనూ ఆర్టిసి బస్సుల్లో వేరే లెవల్లో ఉంటుంది, మహిళా ప్రయాణికుల పరిస్థితి... ఆమధ్య ఆర్టీసీ బస్సుల్లో సీట్ల కోసం మహిళలు కొట్టుకున్న వీడియోలు సోషల్ మీడియాలో ఎన్నో చూశాం. అలాంటిదే మళ్లీ ఈరోజు రిపీట్ అయింది,ఆదివారం పరిగి,నుంచి హైదరాబాద్ వెళుతు న్న టీజీఎస్ ఆర్టీసీ బస్సులో సీట్ కోసం కొందరు మహిళలు తీవ్రంగా కొట్టుకున్నా రు. ఒకరి జుట్టు మరొకరు పట్టుకుని, పొట్టు పొట్టు కొట్టుకున్నారు. ఆదివారం జరిగిన ఈ ఘటనకు సంబంధిం చిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, ఉచిత ప్రయాణ పథకం వల్ల బస్సుల్లో పెరిగిన రద్దీ, తలెత్తుతున్న వివాదాలపై మళ్లీ చర్చ మొదలైంది.వివరాల్లోకి వెళితే, వికారాబాద్ జిల్లా పరిగి నుంచి హైదరా బాద్‌కు వెళుతున్న బస్సులో ఈ గొడవ జరిగింది. వినాయక చవితి పండుగ నేపథ్యంలో బస్సు ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. ఈ క్రమంలో సీటు విషయంలో నలుగు రు మహిళల మధ్య వాగ్వాదం మొదలై, అది తీవ్ర ఘర్షణకు దారితీసింది. తోటి ప్రయాణికులు వారిని విడదీసేందుకు ప్రయ త్నించినా ఫలితం లేకపోయింది. ఈ గొడవతో ఇబ్బంది పడిన కొందరు ప్రయాణికులు బస్సు దిగి వెళ్లిపోయినట్లు సమాచారం.తెలంగాణలో 'మహాలక్ష్మి' పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకంతో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. అయితే, పెరిగిన రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడం తో తరచూ ఇలాంటి గొడవలు జరుగుతు న్నాయని కొందరు ఆరోపిస్తున్నారు. ఒక మంచి పథకాన్ని ఇలాంటి ఘటనలతో కొందరు మహిళలు అపహాస్యం చేస్తున్నారని సోషల్ మీడియాలో పలువురు కామెంట్లు పెడుతున్నారు.

## 69 అడుగులతో ముస్తాబైన ఖైరతాబాద్ గణపతి

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 13**



ప్రతి ఏడాది ప్రత్యేక ఆకృతులు భారీ విగ్రహాలతో భక్తులను ఆకట్టుకునే ఖైరతాబాద్ గణేష్ మండపంలో ఈసారి కూడా ప్రత్యేక ఆకర్షణంగా నిలవనున్నాడు.ఈ భారీ విగ్రహ నిర్మాణ పనులు పూర్తి కావడంతో గణేష్ భక్తుల్లో సందడి నెలకుంది. ఈ ఏడాది వినాయక చవితి సందర్భంగా ప్రముఖ శిల్పి చిన్న స్వామి రాజేందర్, నేతృత్వంలో 69 అడుగుల ఎత్తులో ఖైరతాబాద్ బడా గణేష్ విగ్రహం సిద్ధమైంది. నగరం నలుమూలల నుంచి భక్తులు భారీ విగ్రహాన్ని దర్శించుకు నేందుకు తరలిరాను న్నారు. వినాయక చవితి సందర్భంగా ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నా రు. ఈ నేపథ్యంలో పోలీస్ అధికారులు ప్రత్యేక ట్రాఫిక్ నిబంధనలు విధించారు.

# కాంగ్రెస్‌ను వీడేది లేదు.. వరంగల్ తూర్పు నుంచే పోటీ

**మన దునియా వరంగల్:సెప్టెంబర్ 13**



కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని మాజీ మంత్రి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ తరఫున వరంగల్ తూర్పు నుంచే పోటీ చేస్తానని ప్రకటించారు. నియోజకవర్గ పునర్విభజన (డీలిమిటేషన్) జరిగితే తప్ప వరంగల్ తూర్పు స్థానం తనకే వస్తుందన్న ధీమా వ్యక్తం చేశారు. గత పది రోజులుగా కొండా దంపతులను నమ్ముకున్న కార్యకర్తలు మనోవేదనకు గురయ్యారని, వారిలో నెలకొన్న అయోమయాన్ని తొలగించేందుకే సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలను ఎవరూ నమ్మవద్దని కార్యకర్తలకు సూచించారు. వరంగల్‌లోని ఎం.కె. నాయుడు హోటల్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో కొండా సురేఖ మాట్లాడారు.

కార్యకర్తలను కలవడం ఆలస్యమైంది.. కార్యకర్తలే మా బలం

గత పది రోజులుగా తమను నమ్ముకున్న కార్యకర్తలు, అభిమానులు మనోవేదనకు గురైన విషయం తమకు తెలుసని సురేఖ అన్నారు. సుమంత్ బెయిల్ వ్యవహారం కారణంగా కార్యకర్తలను కలవడం కొంత ఆలస్యమైందని తెలిపారు. రేపటి నుంచి వినాయక చవితి నవరాత్రులు ప్రారంభం కానుండటంతో తాము సుమారు 15 రోజుల పాటు కార్యక్రమాల్లో కొంత దూరంగా ఉండాల్సి వస్తుందని, అందుకే ముందుగానే కార్యకర్తలు, అభిమానులతో మాట్లాడాలని సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరించారు. "పదవులు వస్తాయి.. పోతాయి. కానీ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచే నాయకులే అసలైన నాయకులు" అని సురేఖ అన్నారు. తన 32 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎంపీటీసీ స్థాయి నుంచి మంత్రి పదవి వరకు ఎదిగానని చెప్పారు. తన భర్త కొండా మురళి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ తనను ముందుకు తీసుకెళ్లారని గుర్తుచేశారు. శాయంపేట, పరకాల, వరంగల్ తూర్పు ప్రాంతాల్లో ఎన్ని కష్టాలు వచ్చినా కార్యకర్తలు తమ వెంట నిలిచారని, వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని అన్నారు.

అవకాశవాద రాజకీయాలు పెరిగాయి

ప్రస్తుతం రాజకీయాల్లో అవకాశవాద ధోరణులు పెరిగిపోయాయని సురేఖ విమర్శించారు. ఉదయం ఒక పార్టీ వద్ద, మధ్యాహ్నం మరో పార్టీ వద్ద, సాయంత్రం ఇంకో పార్టీ వద్ద ఉండే రాజకీయ నాయకులు తయారయ్యారని వ్యాఖ్యానించారు. ఇలాంటి రాజకీయాల వల్ల చివరకు అవకాశవాదులే నష్టపోతారని అన్నారు.ప్రజల్లో తమకు ఉన్న విశ్వాసానికి కార్యకర్తలే బలమని తెలిపారు. కొండా దంపతులకు వరంగల్ జిల్లాలోనే కాకుండా తెలంగాణలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. నమ్ముకున్న నాయకుడి కోసం మంత్రి పదవినే వదిలాం దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి నాయకత్వంపై నమ్మకంతో మంత్రి పదవికి రాజీనామా చేసిన విషయాన్ని సురేఖ గుర్తుచేశారు. నమ్ముకున్న నాయకుడి కోసం మంత్రి పదవిని సైతం వదులుకున్నామని, ఆ నిర్ణయంపై ఏనాడూ బాధపడలేదన్నారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తమపై వచ్చిన ఫిర్యాదులు, విమర్శలను ధైర్యంగా ఎదుర్కొన్నామని తెలిపారు. ఎవరు ఫిర్యాదు చేసినా భయపడాల్సిన అవసరం లేదని అప్పట్లో వైఎస్ తనకు చెప్పేవారని సురేఖ గుర్తుచేశారు.

వరంగల్ తూర్పుకు రావడం వెనుక కారణం

బీఆర్ఎస్‌లో ఉన్న సమయంలో తన భర్త కొండా మురళిని వరంగల్ తూర్పు నుంచి పోటీ చేయాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించిన విషయాన్ని సురేఖ ప్రస్తావించారు. ఆ సూచన మేరకే వరంగల్ తూర్పు నుంచి పోటీ చేసినట్లు చెప్పారు.తర్వాత పరకాలకు వెళ్లడం రాజకీయంగా తాము చేసిన పొరపాటని పేర్కొన్నారు. అక్కడి రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకున్న తర్వాత తిరిగి వరంగల్ తూర్పుకు వచ్చామని, ప్రజలు తమను భారీ మెజారిటీతో గెలిపించారని తెలిపారు. అవినీతికి తావులేకుండా పనిచేశా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు రెండేళ్ల ఎనిమిది నెలల పాటు మంత్రి పదవిలో కొనసాగిన సమయంలో తనకు అప్పగించిన మూడు శాఖలను సమర్థవంతంగా నిర్వహించానని సురేఖ అన్నారు. పదవికి ఎక్కడా ద్రోహం చేయలేదని, అవినీతికి పాల్పడలేదని, తనపై చిన్న మచ్చ కూడా రాకుండా పనిచేశానని పేర్కొన్నారు. తన వద్దకు వచ్చిన ప్రజల్లో 99 శాతం మందికి సాధ్యమైనంత మేరకు న్యాయం చేసేందుకు ప్రయత్నించానన్నారు. పదవి అనేది కేవలం అలంకారం మాత్రమేనని.. పదవి లేకపోయినా ప్రజలకు సేవ చేయవచ్చని అన్నారు. మంత్రి పదవి పోయిందని తాను బాధపడటం లేదని, అయితే ఎలాంటి కారణం లేకుండా పదవి తొలగించారన్నదే బాధ కలిగించిందన్నారు. 'నాతో పోటీ కాదు.. ముందు మీ డివిజన్‌లో గెలవండి' తనపై విమర్శలు చేస్తున్న వారిపై కొండా సురేఖ తీవ్రస్థాయిలో స్పందించారు. తనను రాజీనామా చేయాలని, వరంగల్ తూర్పు నుంచి పోటీ చేయాలని కొందరు 'గుంట నక్కలు' కోరుతున్నారని వ్యాఖ్యానించారు. "మీకు తెలుసో.. తెలియదో.. మీరు నాతో పోటీ కాదు. ముందు మీ సొంత 25వ డివిజన్‌లో గెలిచి చూపించండి. వచ్చే ఎన్నికల్లో మీ డివిజన్‌లోనే ఓ మహిళా అభ్యర్థిని నిలబెడతా. ఆమెపై కార్పొరేటర్‌గా గెలిచి చూపించండి" అంటూ వరంగల్ తూర్పుకు చెందిన ఓ ఎమ్మెల్సీని ఉద్దేశించి సురేఖ సవాల్ విసిరారు. తనపై, తన కుటుంబంపై వ్యక్తిగత విమర్శలు చేసే వారు రాజకీయంగా తమ స్థాయిని ముందుగా నిరూపించుకోవాలని అన్నారు. గత పాలనలో అవినీతిని బయటకు తీయాలి గతంలో వరంగల్ లో కొనసాగిన పాలనను ప్రస్తావించిన సురేఖ.. అప్పటి ఓ నాయకుడు, ఆయన సోదరుడు, ఆయన కుమారుడి హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి వాస్తవాలను బయటకు తీయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆ కాలంలో చోటుచేసుకున్న వ్యవహారాలపై అనేక ఆరోపణలు ఉన్నాయని, వాటిని వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చైర్మన్ పదవి కోసం లేఖ ఇచ్చాం.. తర్వాత ఫోన్ కూడా చేయలేదు మరోవైపు గుండు సుధారాణి వ్యవహారాన్ని కూడా సురేఖ ప్రస్తావించారు. తమ నాయకుడు కొండా మురళి ఆదేశాల మేరకు చైర్మన్ పదవి కోసం లేఖ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. పదవి వచ్చిన తర్వాత కనీసం ఫోన్ చేసి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో ఎవరి ఆశలు వారికి ఉంటాయని, అయితే తమతో కలిసి నడిచిన వారి పట్ల కనీస బాధ్యత, కృతజ్ఞత ఉండాలని సూచించారు.

నవీన్ రాజు కోరిక మేరకు..

మంత్రి పదవి నుంచి బర్తరఫ్ అయిన అనంతరం హైదరాబాద్‌లోనే ఉంటే.. ప్రజల్లోకి రావాలని నవీన్ రాజు తనకు సూచించేవారని కొండా సురేఖ తెలిపారు. "ఇక హైదరాబాద్‌లో ఉండకండి.. ప్రజల్లోకి రండి.. మీ ప్రజల మధ్య ఉండండి" అని ఆయన తరచూ చెప్పేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం ఆయన కోరిక నెరవేరిందని, ఇకపై వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సురేఖ స్పష్టం చేశారు. ప్రజలకు ఎప్పుడు ఆకలి వచ్చినా, ఆపద వచ్చినా వారి కుటుంబ సభ్యురాలిగా అండగా నిలిచే అవకాశం తనకు దేవుడు కల్పించాడని భావిస్తున్నానని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, వారి సమస్యలపై నిరంతరం పోరాడతానని చెప్పారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు మరింత చేరువగా ఉంటానని కొండా సురేఖ పేర్కొన్నారు.

పార్టీ మారుతున్నట్లు వచ్చే వార్తలను నమ్మొద్దు

తాము పార్టీ మారుతున్నట్లు పలు ఛానళ్లలో, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కథనాలను సురేఖ ఖండించారు. టీఆర్పీ కోసం కొందరు తమకు నచ్చినట్లుగా ఊహాగానాలు రాస్తున్నారని వ్యాఖ్యానించారు."ఏ పార్టీకి వెళ్తున్నాం.. ఏ పార్టీ నుంచి వస్తున్నాం అనే వార్తల్లో ఒక్కటీ వాస్తవం కాదు. కాంగ్రెస్ పార్టీని వీడే ఆలోచన మాకు లేదు. కాంగ్రెస్‌లోనే కొనసాగుతాం" అని స్పష్టం చేశారు.తాము గతంలో కొన్ని రాజకీయ పరిస్థితుల కారణంగా వైఎస్సార్‌సీపీ, అనంతరం బీఆర్ఎస్‌లోకి వెళ్లాల్సి వచ్చిందని చెప్పారు. అధికార పార్టీ నుంచి ప్రతిపక్ష పార్టీలోకి వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఒక జెండా కింద గెలిచి మరో జెండా కిందకు వెళ్లే రాజకీయాలు తాము చేయలేదన్నారు.

రాహుల్ గాంధీ గౌరవాన్ని నిలబెడతా

రాహుల్ గాంధీ నాయకత్వంలో గెలిచిన వరంగల్ తూర్పు స్థానాన్ని వదులుకునే ప్రసక్తే లేదని సురేఖ స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున వరంగల్ తూర్పు నుంచే పోటీ చేస్తానని, గెలిచి చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు.తన భర్త కొండా మురళికి భవిష్యత్తులో పార్టీ తరఫున తగిన అవకాశం లభిస్తుందని, చైర్మన్ పదవి వస్తుందన్న నమ్మకం ఉందన్నారు. 24 డివిజన్లలో కాంగ్రెస్ జెండా ఎగరాలి రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో 24 డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని సురేఖ పిలుపునిచ్చారు. మంత్రి పదవి పోయిందని ఇంట్లో తలుపులు వేసుకుని కూర్చోబోనని, ఇకపై మరింతగా ప్రజల్లో ఉంటానని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ, అభివృద్ధి అంటే ఏమిటో ప్రజలకు చూపిస్తామని తెలిపారు. కార్యకర్తలు పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలని, పార్టీని బలోపేతం చేయడమే తమ ముందున్న లక్ష్యమని అన్నారు. "మనం ఒక్కటిగా ఉండాలి. పార్టీ కోసం పనిచేయాలి. మాపై నమ్మకం పెట్టుకున్న కార్యకర్తలకు మాట ఇస్తే మాట తప్పం. కాంగ్రెస్ పార్టీని వీడేది లేదు. ఇందులోనే కొనసాగుతాం" అని సురేఖ స్పష్టం చేశారు.

## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం!

**మన దునియా,పెద్దపల్లి జిల్లా:సెప్టెంబర్ 13**

మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం వినాయక చవితి ఉత్సవాలను పర్యావరణ రహితం గా నిర్వహించాలని రసాయన పదార్థాల తో తయారు చేసిన విగ్రహాలను పక్కన పెట్టి, ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించా లని పొత్కపల్లి ఎస్సై సనత్ రెడ్డి, పిలుపునిచ్చారు.? పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక ప్రతిమల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై మాట్లాడుతూ.. రసాయన రంగులతో తయారు చేసే విగ్రహాల వల్ల జలవ నరులు తీవ్రంగా కలుషితమవుతాయని ఎస్సై ఆందోళన వ్యక్తం చేశారు. మట్టి విగ్రహాలు నీటిలో త్వరగా కరిగిపోవడం వల్ల వాగులు, చెరువులు, కుంటలు స్వచ్ఛంగా ఉంటాయ ని తెలిపారు. ఇంటింటా, వాడవాడ లా మట్టి గణపతుల వినియోగంపై ప్రజల్లో చైతన్యం తెస్తున్న సదాశయ ఫౌండేషన్ సభ్యుల కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.? ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మాచారి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఫౌండేషన్ సభ్యులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, క్యాతం వెంకటేశ్వర్లు, మెరుగు సారంగం, క్యాతం మల్లేశం, అల్లం సతీష్, వేణు తదితరులు పాల్గొన్నారు



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com